17వ వసంతంలోకి
సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
మంగళవారం 13 ఫిబ్రవరి 2024 : పేజీలు 9

# మూర్ఛపై అపోహలు వద్దు..

▶▶ అవగాహన ముఖ్యం ▶▶ అంటువ్యాధి కాదు.. మందులు,శస్త్రచికిత్సలతో పూర్తి ఉపశమనం, ▶▶ భారతదేశంలో కోటి మందికి పైగా ఈ వ్యాధి బాధితులు ▶▶ అంతర్జాతీయ మూర్ఛ దినోత్సవం సందర్భంగా కిమ్స్ ఆస్పత్రిలో అవగాహన సదస్సు,





హైదరాబాద్, మేజర్ న్యూస్: మూర్ఛ అనేది మెదడుకు వచ్చే సర్వసాధారణమైన వ్యాధి అని, భారతదేశంలో ప్రస్తుతం దాదాపు కోటిమందికి పైగా ఈ వ్యాధి బాధితులున్నారని కిమ్స్ ఆస్పత్రికి చెందిన న్యూరోసర్జన్ డాక్టర్. మానస్ ప్రాణిగ్రహి అన్నారు. అంతర్జాతీయ మూర్ఛ దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్లోని కిమ్స్ ఆస్పత్రిలో సోమవారం నిర్వహించిన అవగాహన సదస్సును ఆస్పత్రి సీఎండీ డాక్టర్ బొల్లినేని భాస్కరరావు, న్యూరాలజిస్ట్ డాక్టర్. సీతా జయలక్ష్మిలతో కలిసి ప్రారంభించారు. ఇందులో మూర్ఛ వ్యాధిగ్రస్తులతో పాటు సామాన్య ప్రజలూ పాల్గొన్నారు. ఇందులో దీని చుట్టూ ఉన్న అపోహలను దూరం చేయడంపై పలువురు మాట్లాడారు. తమ జీవితంలో మూర్ఛవ్యాధితో ముడిపడిన అనేక సవాళ్లను విజయవంతంగా ఎదుర్కొంటూ జీవితాన్ని గడువుతున్నవారిపై ఈ సంవత్సరం అంతర్జాతీయ మూర్ఛ దినోత్సవం ప్రధానంగా దృష్టిపెట్టింది. ప్రతి ఒక్కరూ ముందుకొచ్చి, ఈ వ్యాధిపై ఉన్న దురభిప్రాయాలను పార్రదోలాలని ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆస్పత్రి సీఎండీ డాక్టర్ బి.భాస్కరరావు సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ మానస్ పాణిగ్రాహి మాట్లాడుతూ,మూర్ఛ అనేది నరాలకు సంబంధించిన సమస్య. ఇది వచ్చినప్పుడు మెదడులోని నాడీ కణాల కార్యకలాపాలు దెబ్బతింటాయి. మూర్ఛ లేదా అసాధారణ ప్రవర్తన, అనుభూతులు, కొన్నిసార్లు స్పృహ కోల్పోతారు.

మిగతా 2లో

## అసంపూర్తిగా ఉన్న పనులను

# పూర్తి చేయాలి

### జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):రహమత్ నగర్ లో జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో లో చేపట్టిన పలు అభివృద్ధి పనులను సత్వరమే పూర్తి చేయాలని కమిషనర్ రోనాల్డ్ రోస్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కమిషనర్ జోనల్ కమిషనర్, అధికారులతో పలు పనులను పరిశీలించారు.

మిగతా 2లో



## నేడు జరిగే బిఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

### ఎమ్మెల్యే తలసాని



సనత్‌నగర్, మేజర్‌న్యూస్: ఈనెల 13 న నల్లగొండలో పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే బహిరంగ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన నివాసం వద్ద సనత్ నగర్ నియోజకవర్గ పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు.

మిగతా 2లో

# ట్రాన్స్ కో అధికారులు చెప్పిందే వేదమా?



హైదరాబాద్, మేజర్ న్యూస్: ట్రాన్స్ కో అధికారుల తీరుతో వినియోగదారులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. గత ప్రభుత్వం మారినప్పటికీ అవినీతి అధికారుల తీరు మారడం లేదు. విలువైన భూములను బినామీ పేర్ల మీద రిజిస్ట్రేషన్లు చేసుకున్న ట్రాన్స్ కో అధికారులు పెత్తనం చెలాయిస్తున్నారు.

▶▶ ప్రభుత్వం మారినా తీరు మారని అధికారులు
▶▶ గత ప్రభుత్వ నిద్రమత్తు వదలని ట్రాన్స్ కో అధికారులు
▶▶ మీటర్లు ఇచ్చేది వాళ్లే (టి ఎస్ ఎస్ పి డి సి ఎల్) తీసేస్తామని నోటీసులు ఇచ్చేది వాళ్లే
▶▶ గత ప్రభుత్వ అవినీతి అధికారుల ఒత్తిడితో డ్రామాలు చేస్తున్న ట్రాన్స్ కో అధికారులు
▶▶ ఇబ్బందులకు గురవుతున్న వినియోగదారులు

ట్రాన్స్ కో అధికారులు నిద్ర మత్తు వదలడం లేదు. వినియోగదారులకు విద్యుత్ మీటర్లు ఇస్తూ గతంలో అవినీతి అధికారుల సూచన మేరకు ఇచ్చిన మీటర్లకు నోటీస్ లు ఇస్తున్నారు. దీని మూలంగా విద్యుత్ వినియోగదారులు ఇబ్బందులు పడే పరిస్థితి వచ్చింది. వివరాల్లోకి వెళితే ఖైత్లాపూర్ సర్వేనెంబర్ 1007 నెంబర్ లో విద్యుత్ మీటర్ కోసం డాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అనే వినియోగదారుడు దరఖాస్తు చేసుకున్నారు.

మిగతా 2లో

## అసంపూర్తిగా ఉన్న పనులను
# పూర్తి చేయాలి

**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా కమిషనర్ రోనాల్డ్ రోస్ రహమత్ నగర్ జంక్షన్ అభివృద్ధి పనులను, కార్మిక నగర్ నాలా పనులు యస్ పి ఆర్ హిల్స్ లో గల దళిత స్టడీ సెంటర్, సున్నం చెరువు, 100 ఫీట్ రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... జంక్షన్ అభివృద్ధికి రూ. 4.50 కోట్లు మంజూరు చేసిన నేపథ్యంలో అట్టి ప్లాన్ కూడా ఆమోదం పొందినందున మరొక సారి టౌన్ ప్లానింగ్, పోలీస్ శాఖ సలహాలు తీసుకుని వారి సూచన మేరకు పనులను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్మిక నగర్ లో ఎన్.ఎం.ఎస్.ఎం. ఈ వద్ద గల నాలా ను వారి నిధులతోనే నాలా పనులు చేపట్టాలని సూచించారు. సున్నం చెరువులో చెత్త డంపింగ్ వేయకుండా పెన్సింగ్ ఏర్పాటు చేయాలని జోనల్ కమిషనర్ ను ఆదేశించారు. యస్ పి ఆర్ హిల్స్ దళిత సెంటర్ భవన నిర్మాణం పూర్తి అయినందున ప్రారంభోత్సవం చేయాలని కార్పొరేటర్ సి యస్ రెడ్డి కమిషనర్ ను కోరగా ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ కమిషనర్ ను ఆదేశించారు.

కమిషనర్ వెంట జోనల్ కమిషనర్ స్నేహ శబరిష్, కార్పొరేటర్ సి. ఎన్ రెడ్డి, ఈఈ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ కో అధికారులు చెప్పిందే వేదమా?

మొదటిపేజీ తరువాయి...

నిబంధన ప్రకారం దరఖాస్తుదారుడు అన్ని డాక్యుమెంట్లు సైతం పొందుపరిచాడు. సెల్ఫ్ డిక్లరేషన్ సైతం తీసుకున్న ట్రాన్స్ కో ధికారులు మీటర్ మంజూరు చేశారు. వినియోగదారుడి నిర్మించిన రూమ్ వద్ద విద్యుత్ శాఖ సిబ్బంది మీటర్ ను బిగించారు. ఇంతవరకు బాగానే ఉంది. మీటర్ బిగించిన (టి ఎస్ ఎస్ పి డి సి ఎల్) ఎ ఈ, క్రింది స్థాయి సిబ్బందిపై పెత్తనం చేస్తున్న ట్రాన్స్కో ఉన్నత అధికారులు బిగించిన మీటర్ కు నోటీసులు ఇస్తూ వినియోగదారులను ఇబ్బందులు గురిచేస్తున్నారు. ప్రజలు కట్టిన పన్నులతో జీతభత్యాలు తీసుకుంటున్న ట్రాన్స్ కో అధికారులు వినియోగదారులకు ఇబ్బందులు కలిగిస్తున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే స్పందించి తీసుకొని కె పి హెచ్ బీ కాలనీ లో గల ట్రాన్స్ కో అధికారుల తీరుపై విచారించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విద్యుత్ వినియోగదారులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

వివాదాస్పద భూముల్లో ట్రాన్స్ కో అధికారులు

మీటర్లు బిగించి తిరిగి నోటీస్ ఇవ్వడం వెనక ట్రాన్స్ కో ఉన్నతాధికారులు గతంలో పనిచేసిన అధికారులు వివాదాస్పద భూములు కొనుక్కొని రాజకీయం చేస్తూ చట్టబద్ధంగా ఉన్న భూములకు ఇచ్చిన మీటర్లకు నోటీసులు ఇవ్వడం పెద్దల హస్తం ఉన్నట్లు తెలుస్తోంది. విజిలెన్స్ అధికారులు సైతం మీటర్లు ఇస్తూ తిరిగి నోటీసు ఇవ్వడం వెనుక తతంగంపై విచారణ జరిగితే అన్ని విషయాల బయటపడతాయని చెప్పక తప్పదు

## మూర్ఛపై అపోహలు వద్దు..

**మొదటిపేజీ తరువాయి...** మూర్ఛ అనేది చికిత్స చేయగల మెదడు వ్యాధి. ఇది ఏ వయసులోనైనా వస్తుంది. 20 సంవత్సరాలకు ముందు, 60 సంవత్సరాల తర్వాత ఎక్కువగా నిర్ధారణ అవుతుంది అని అన్నారు. ఒక్కసారి వస్తేనే మూర్ఛ ఉన్నట్లు కాదు. కనీసం రెండు సార్లు వస్తే అప్పుడు చూపించుకోవాలి. కొద్దిపాటి మూర్ఛ వచ్చినా చికిత్సలు అవసరం అవుతాయి. ఎందుకంటే వాహనాలు నడిపేటప్పుడు, లేదా ఈత కొట్టేటప్పుడు అవి ప్రమాదకరం. మందులతో కొన్నిసార్లు నయమవుతుంది. శస్త్రచికిత్స చేస్తే దాదాపు 80% మందికి పూర్తిగా నయమవుతుంది .చిన్నతనంలో వస్తే, పెద్దవారయ్యేకొద్దీ అదే పోతుంది.

ఎందువల్ల వస్తుంది?: మూర్ఛ రావడానికి అత్యంత ముఖ్యమైన కారణాలు చిన్నతనంలోనే మెదడుకు గాయాలు, అంటు వ్యాధులు, మెదడుకు తీవ్రమైన గాయం, స్ట్రోక్. ఈ పరిస్థితులన్నీ నివారించదగినవి. ఈ సమస్య ఉన్నవారిలో 30 శాతం మందిలో మూర్ఛకు గుర్తించదగిన కారణం ఉండదు. ఇంకా జన్యు ప్రభావం, మెదడు కణితులు, మెదడు అభివృద్ధి రుగ్మతల వంటి కారకాల వల్ల కూడా దీన్ని కనుక్కోవచ్చు అని వివరించారు.

ఇప్పటికే కొన్నివేల మూర్ఛ శస్త్రచికిత్సలు చేసిన డాక్టర్ మానస్ పాణిగ్రాహి ఈ సందర్భంగా మాట్లాడుతూ, మందులతో తగ్గనప్పుడు శస్త్రచికిత్స చాలా మంచిది. వ్యాధి గురించిన అపోహలు, అది ఉన్నవారిపై చూపుతున్న వివక్ష కారణంగా వారి జీవితాలపై ప్రతికూల ప్రభావం పడుతోంది. మూర్ఛ ఉన్న పిల్లలను పాఠశాలల్లో ఆటలు ఆడించకపోవడం,సామాజిక కార్యకలాపాలకు వారిని దూరం పెట్టడం వల్ల వారి అభివృద్ధి, ఆత్మగౌరవం రెండూ దెబ్బతింటున్నాయి .అలాగే, ఈ సమస్య ఉన్న పెద్దవయసువారికి ఉద్యోగావకాశాల విషయంలో చిన్నచూపు చూడటం, పదోన్నతులు ఇవ్వకపోవడం, కొన్ని ముఖ్యమైన ఉద్యోగాల్లోకి వారిని తీసుకోకపోవడం లాంటివి ఎదురవుతున్నాయి. దురభిప్రాయం, అపోహల కారణంగానే మూర్ఛవ్యాధి ఉన్నవారిని చిన్నచూపు చూస్తున్నారు. చాలామంది ఇది మానసిక అనారోగ్యమని, దీనివల్ల పనులు చేసుకోలేరని, లేదా అది అంటువ్యాధి అని అపోహ పడుతున్నారు. మూర్ఛ ఉన్నవారిలో దాదాపు సగం మందికిపైగా ఇలాంటి వివక్ష ఎదుర్కొంటున్నారు అని చెప్పారు.

వివక్షను అధిగమించాలి మూర్ఛవ్యాధి వల్ల బాధితులు జీవితంలో అన్ని అంశాల్లో ప్రభావితమవుతారు. నిజానికి వ్యాధి వల్ల వచ్చే సమస్యల కంటే, దాని కారణంగా ఎదురయ్యే వివక్షను భరించడమే కష్టం అవుతుంది. ఇది అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాలన్నింటిలో ఉంటోంది. దీనివల్ల మూర్ఛ బాధితులు శారీరకంగా, మానసికంగా, సామాజికంగా ఇబ్బంది పడతారు. సాధారణంగా 5 నిమిషాల కంటే ఎక్కువసేపు మూర్ఛ వస్తే తప్పనిసరిగా వైద్యులను సంప్రదించాలి. అలాగే మూర్ఛ తర్వాత ఊపిరి రాకపోయినా,స్పృహ లేకపోయినా, వెంటనే రెండోమూర్ఛ వచ్చినా వెళ్లాలి. జ్వరం ఎక్కువగా ఉన్నా, గర్భంతో ఉన్నా, మూర్ఛ వచ్చినప్పుడు గాయపడినా కూడా వైద్యుల వద్దకు వెళ్లాలి. మూర్ఛ ఉన్నవాళ్లు సైతం సాధారణ ప్రజల్లాగే జీవితంలో ఏదైనా సాధించగలరు. వారికి సరైన చికిత్స అందిస్తే, దాదాపు 70 శాతం కు పైగా బాధితులు పూర్తిస్థాయిలో సాధారణ జీవనం గడపగలరు. మూర్ఛను అంటువ్యాధి అని చాలామంది అనుకుంటారు గానీ, అది కాదు. ఈ వ్యాధి ఉన్నవారికి తెలివితేటల్లో ఎలాంటి లోటూ ఉండదు. సరైన చికిత్స అందితే వాళ్లు సాధారణ జీవనం గడిపి, ఉద్యోగం చేసుకుంటూ.. పెళ్లి చేసుకుని పిల్లల్ని కూడా కనొచ్చు అని డాక్టర్ సీతాజయలక్ష్మి వివరించారు.

## ప్రభుత్వం మారినా ప్రజా ఆస్తులను కబ్జాల నుంచి కాపాడలేరా : కార్పొరేషన్ అధ్యక్షులు ఆకుల సతీష్



దుండిగల్ మేజర్ న్యూస్ : కార్పొరేషన్ అధ్యక్షులు ఆకుల సతీష్ పేర్కొన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ అసెంబ్లీ పరిధిలో నిజాంపేట్, బౌరంపేట నందు ప్రభుత్వ చెరువులు, భూములు ఆక్రమణ, అక్రమ నిర్మాణాలపై గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఫిర్యాదు చేసిన కనీసం చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని, కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అయినా కబ్జాలపై చర్యలు తీసుకొని, ప్రజా ఆస్తులు కాపాడాలని కలెక్టర్ కు ప్రజావాణిలో బిజెపి శ్రేణులతో కలిసి కార్పొరేషన్ అధ్యక్షులు ఆకుల సతీష్ ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ సైనిక ఉద్యోగికి ప్రభుత్వం 3.05 ఎకరాలు కేటాయించింది. 2014లో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వంలో స్థానిక ప్రజా ప్రతినిధి తన రాజకీయ పలుకుబడిని ఉపయోగించుకుని నిబంధనలకు విరుద్ధంగా సరైన ఎన్ఓసి పొందకుండానే, కోట్ల విలువ చేసి ఈ భూమిని ప్రిన్సిపల్ సెక్రటరీ నుంచి ఎన్వోసీ పొందకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవడం చట్టవిరుద్ధమని అన్నారు. అంతేకాకుండా దాదాపు 30 గుంటలు అదనవు ప్రభుత్వ స్థలం ఈ ఫామ్హౌస్ లో కలుపుకొని కాంపౌండ్ వాల్, గెస్ట్ హౌస్ ఎలాంటి మున్సిపల్ అనుమతులు పొందకుండానే నిర్మాణం చేసుకోవడం జరిగిందన్నారు. ఆక్రమించుకున్న ప్రభుత్వ స్థలాన్ని30 గుంటలను సర్వే చేసి స్వాధీనం చేసుకొని ప్రజా అవసరాలకు వినియోగించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రగతి నగర్ ఎర్రకుంట నందు ఎమ్మార్వో చెరువు ఎఫ్ టి ఎల్ స్థలం సర్వేనెంబర్ 134లో నిర్మాణానికి అనుమతిస్తూ ఎన్ఓసి ఇవ్వడమే కాకుండా, సర్వేనెంబర్ 49 లో చూపిస్తూ స్కెచ్ ప్లాన్ ఇచ్చి చెరువు కబ్జాకు సహకరించిన వైనంపై చర్యలు తీసుకోవాలన్నారు. తక్షణమే ఇరిగేషన్ అధికారులు కోర్టు తీర్పు ప్రకారం ఎఫ్టిఎల్ /బఫర్ జోన్లో నిర్మాణాన్ని కూల్చేయాలని, సహకరించిన ఎమ్మార్వో పై చర్యలు తీసుకోవాలన్నారు. ★పెంచిన ఆస్తిపన్ను తక్షణమే తగ్గించాలి

కార్పొరేషన్ 2022-23వ సంవత్సరంలో పాత భవనాలకి రెండింతలు పెంచిన ఆస్తిపన్ను తక్షణమే తగ్గించాలని లేనియెడల ఈ నెలలో మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముట్టడిస్తామని కార్పొరేషన్ అధ్యక్షులు ఆకుల సతీష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ అరుణ్ రావు, స్పోర్ట్స్ పర్సన్ కౌశిక్ నాయుడు, ప్రసాద్ రాజు, తదితరులు పాల్గొన్నారు

## జిహెచ్ఎంసిని అధ్యయనం చేయడానికి వచ్చిన లక్నో మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బృందం

### సానిటేషన్ సి అండ్ డి సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ మన దగ్గర అమలు అవుతున్న పూర్తి వివరాలు అందించిన నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి




హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):లక్నో మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ ఆధ్వర్యంలో కార్పొరేషన్ (కార్పొరేటర్) ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ శానిటేషన్ బెస్ట్ ప్రాక్టీసెస్ పై అధ్యయనం చేసేందుకు హైదరాబాద్ కు వచ్చారు. ఈ సందర్భంగా వారు జవహర్ నగర్ లో డంపింగ్ యార్డు, శానిటేషన్ ను పరిశీలించారు. చివరి రోజు సోమవారం మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మర్యాద పూర్వకంగా కలిసి శానిటేషన్, సి అండ్ డి సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, జిహెచ్ఎంసి లో అమలు చేస్తున్న వివరాలను వారు మేయర్ ను అడిగి తెలుసుకున్నారు. శానిటేషన్ మొదటి దశ స్వచ్ఛ ఆటోల ద్వారా ఇంటింటికీ సేకరించి దగ్గర లో యస్ సి టి పి లకు తరలించి అక్కడ నుండి డంపింగ్ యార్డ్ కు తరలించడం జరుగుతుందని తెలిపారు. శానిటేషన్ లో కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ సర్వేక్షన్ లో మొత్తం జిహెచ్ఎంసి కి వివిధ కేటగిరీల లో 5 అవార్డులు వచ్చాయని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి వివరించారు. ప్రతి రోజు 7500 మెట్రిక్ టన్నుల చెత్తను సేకరించి జవహర్ నగర్ డంప్ యార్డు తరలిచడం జరుగుతుందని, ప్యారా నగర్ లో మరొక డంపు యార్డు గుర్తించామని చెప్పారు. భవన నిర్మాణ వ్యర్థాలు (సి అండ్ డి) రెండు ప్లాంట్ కు గానూ మరో రెండు ప్లాంట్లను ఏర్పాటు చేయడం జరిగిందని, నగర వ్యాప్తంగా ఏర్పడిన సి అండ్ డి వ్యర్థాలను ఎప్పటి కప్పుడు రీసైక్లింగ్ చేయడానికి నగరం నలువైపులా మరో రెండు ఏర్పాటు చేసినట్లు మేయర్ వారికి వివరించారు. నగర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ సహకారం తో ఫ్లైఓవర్ లు, రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు, సోషల్ సెక్యూరిటీ పథకాలు అమలు చేసినట్లు వివరించారు.

లక్నో మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శ్రీమతి స్మ్మ కర్వ్యల, కార్పొరేటర్లు (ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ అంటే మన దగ్గర స్టాండింగ్ కమిటీ మెంబర్స్) సుశీల్ కుమార్, సౌరవ్ సింగ్, శైలేంద్ర వర్మ, ముఖే సింగ్, సురేంద్ర, వాల్మీకి, కమల్ సక్సేనా, హరిశ్చంద్ర, లాడి రాణి, కన్నా జియా, ఉమేష్ సాన్వాల్, లెగ్ అఫు, కమ్రాన్ బెగ్, ఏ ఎం సి పంకజ శ్రీవాస్తవ, మేయర్ పి ఏ ప్రకాష్ ఉపాధ్యాయ, జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తో పాటు, యస్.డబ్లు.ఎం ఈ ఈ కోటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.




## నేడు జరిగే బిఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేయాలి



**మొదటిపేజీ తరువాయి..** ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణా జలాల పరిరక్షణ, కృష్ణానదిపై ఉన్న ప్రాజెక్టులను కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రానికి అప్పగించడానికి వ్యతిరేకంగా ఈ సభను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగిస్తే భవిష్యత్‌లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఈ సభకు పార్టీ అధ్యక్షులు కెసిఆర్ హాజరవుతారని చెప్పారు. 13 వ తేదీ ఉదయం 9.00 గంటలకు మారేడ్ పల్లిలోని మున్సిపల్ గ్రౌండ్‌కు చేరుకోవాలని, అక్కడి నుండి ర్యాలీగా నల్లగొండ సభకు బయలుదేరనున్నట్లు చెప్పారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ కుర్మ హేమలత, మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, అత్తిలి మల్లికార్జున్ గౌడ్, లలితా చౌహన్, పార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు కొలను బాల్ రెడ్డి, హన్మంతరావు, గుర్రం పవన్ కుమార్ గౌడ్, వెంకటేషన్ రాజు, అత్తిలి శ్రీనివాస్ గౌడ్, నాయకులు తలసాని మహేష్ యాదవ్, ధర్మేంద్ర యాదవ్, స్కైలాబ్ యాదవ్, అశోక్ యాదవ్,శ్రీహరి, సంతోష్, కిషోర్, ఏసూరి మహేష్, ఆరీఫ్ శ్రీకాంత్ రెడ్డి, రామ్ నివాస్ బన్సాలీ తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం : కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ





దుందిగల్ మేజర్ న్యూస్ : ప్రజలకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తూ, అభివృాఎద్ధి చేయటమే తమ లక్ష్యమని, స్థానికంగా నెలకొన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తున్నామని కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ పేర్కొన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మునిసిపాలిటీలోని బౌరంపెట్ లోని 19వార్డు ఇందిరమ్మ కాలనీలో రూ.10 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సి.సి రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను వైస్ చైర్మన్ పద్మారావు, స్థానిక కౌన్సిలర్ బేంబడి వనితా బుచ్చిరెడ్డిలతో కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృాఎద్ధికి ఎల్లవేలలా కృాఎషి చేస్తూ, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా కృాఎషి చేస్తున్నామని తెలిపారు. కాలనీలో పర్యటించి కాలనీ సభ్యులు, స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఈ నెల 19వ తేదీ నుండి 21వ తేదీ వరకు కాలనీలో జరగబోయే శ్రీశ్రీశ్రీ దాసాంజనేయ స్వామి సహిత మల్లికార్జున స్వామి వారి 2వ వార్షికోత్సవ వేడుకలు, జాతర మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనాలని ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మురళి యాదవ్, వార్డు ప్రెసిడెంట్ సోమరాజు, యూత్ ప్రెసిడెంట్ యోగి, బి.సి.ప్రెసిడెంట్ వంశీ, నాయకులు భూషణ్, శివ, సూర్య, అశోక్, జయ్ కుమార్, తాతారావు, ఉత్తమ, సుబ్బమ్మ, గోపాల్, శ్రీను, ఆంజనేయులు, మహేష్ యాదవ్, ఉష, లక్ష్మి, సౌజన్య, మరియు స్థానిక నాయకులు, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ చైర్మన్ అరుణ గుప్త పై దాడి అమానుషం

**- తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య జర్నలిస్ట్ సంఘం ఉపాధ్యక్షుడు నరేంద్రుల అమర్ గుప్త**



సోమాజిగూడ/మేజర్ న్యూస్:అచ్చంపేట మార్కెట్ చైర్మన్ అరుణ పై రైతులు దాడి చేయడం అమానుషమని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నరేంద్రుల అమర్ గుప్తా తీవ్రంగా ఖండించారు. సోమవారం బంజారా హిల్స్ లోని కార్యాలయం లో ఏ్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్య వైశ్యులు మార్కెట్ చైర్మన్ గా ఉండడాన్ని కొందరు జీర్ణించుకోలేక ఇలాంటి అమానుష చర్యలకు పాలుపడుతున్నారని ఆరోపించారు. ఒక మహిళ అని కూడా చూడకుండా ఈవిధంగా వ్యవహరించడం సభ్యసమాజం తలదించుకునే విధంగా చేసిన చర్యను కులాలకు అతీతంగా సమాజంలో అన్ని కులాలకు చెందిన ప్రతి ఒక్కరూ ముక్త కంఠంతో ఖండించాలని అయన డిమాండ్ చేశారు. వైశ్యులకు కూడా రాజకీయాల్లో ఉండేందుకు హక్కు ఉందని అన్నారు. తుకాలలో మోసాలు జరిగితే , గీట్టు గిట్టుబాటు ధర లభించకపోతే చైర్మన్ కు సెక్రటరీకి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయాలి కానీ ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడడం సమంజసం కాదని అన్నారు. ఆమెను కొట్టుకుంటూ తీసుకురావడం అమానుషమైన చర్యని అన్నారు. ఇప్పటివరకు ఎందరో అచ్చంపేట మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీ చైర్మన్ లు చేసిన వారు ఉన్నారనీ కానీ ఏ మార్కెట్ చైర్మన్ పై కూడా దాడి చేయలేదని అన్నారు. ఇలాంటివి పునరావృాఎతం కాకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని ,దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి వారిపై కేసు నమోదు చేయాలని అన్నారు. దోషులను శిక్షించేంతవరకు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపట్టేందుకు కూడా ఆర్యవైశ్యుల సిద్ధంగా ఉన్నారని అన్నారు.అరుణ గుప్త పట్ల జరిగిన ఇలాంటి సంఘటన రాష్ట్రంలో మరే మహిళా పట్ల కూడా జరగొద్దని కూడా అమర్ గుప్త డిమాండ్ చేశారు.

## రాష్ట్ర నాలుగవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం క్యాలండర్‌ను ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃతెలంగాణ రాష్ట్ర నాలుగవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం రూపొందించిన నూతన సంవత్సర క్యాలండర్‌ను రాష్ట్ర వ్యవసాయ,సహకార,జౌళి,మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ప్రత్యేకంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్‌ల సమక్షంలో నూతన సంవత్సర క్యాలండర్‌ను మంత్రి తన ఛాంబర్‌లో లాంఛనంగా ఆవిష్కరించారు. అనంతరం సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్‌లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనున్న నాల్గవ తరగతి ఉద్యోగులు ఏదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి సమస్యలను పరిష్కరించేందుకు తగిన చొరవ తీసుకోవాలన్నారు. ఈ క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ దాస్య నాయక్,కోశాధికారి కె. ధన్‌రాజ్,గౌరవ అధ్యక్షులు ఖాదర్ బిన్ హసన్,ఉపాధ్యక్షులు బి. రాజేందర్,రాష్ట్ర కార్యదర్శి తాహెర్,సంయుక్త కార్యదర్శి ఏ. భరత్,ఆఫీస్ సెక్రెటరి జి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సందర్శకులకు సౌకర్యంగా బుక్ ఫెయిర్..



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః సందర్శకులకు సౌకర్యం 36వ హైదరాబాద్ జాతీయ బుక్‌ఫెయిర్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వాసు పేర్కొన్నారు.బుక్ స్టాల్స్ వరుసలకు మధ్య 40ఫీట్ల రోడ్డును ఏర్పాటు చేసామని తెలిపారు.ఒక వరుసు నుండి ప్రక్కన ఉన్న వరుసలోకి పోయేందుకు బారికేడ్ల మధ్య దారిని ఏర్పాటు చేసామని తెలిపారు.ఎండల కారణంగా చల్లటి మంచి నీటిసౌకర్యాన్ని కల్పించామన్నారు.

# మహనీయుడు పి.వి...



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః భారత మాజీ ప్రధానమంత్రి శ్రీ పి.వి.నరసింహా రావు బహుభాషావేత్తయే కాకుండా ఉత్తమ సాహిత్యకారుడని పరిమళ సాహితీ హైదరాబాద్ అధ్యక్షులు డా.మండల స్వామి శ్లాఘించారు. ఆ మహనీయునికి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించిన సందర్భంగా హయత్ నగర్ లోని స్థానిక భవిష్య జూనియర్ కళాశాలలో ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన అభినందన సభలో ప్రసంగిస్తూ సంస్కరణ దృాఎక్పథంతో రచనలు చేసిన మహనీయుడని చెప్పారు. అందుకు నిదర్శనంగా గొల్ల రామవ్వ వంటి కథ నుండి లోపల మనిషి, వేయి పడగలు వరకు తెలుగు సాహిత్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే రచనలు చేశారన్నారు. వేయి పడగలు తెలుగు నవలను సహస్రఫణ్ పేరుతో హిందీలోకి అనువాదం చేసిన ఘనత వారిది అన్నారు. సభకు అధ్యక్షత వహించిన పరిమళ సాహితీ ప్రధాన కార్యదర్శి నకిరేకంటి శ్రీనయ్యగారు సాహిత్య కోణంతోపాటు ఆర్థిక సంస్కరణ అభిలాషిగా, రాజకీయ చాణుక్యుడుగా నిలిచిన స్థిత ప్రజ్ఞుడు శ్రీ పి.వి.నరసింహా రావు గారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పరిమళ సాహితి సభ్యులు డా.వున్న దామోదర్, చెట్టి గణేశ్ గౌడ్, జానయ్య, స్వామి, రవి, శేఖర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాబా ఫసియుద్దీన్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన శివకుమార్ గుప్త



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఇటీవలి కాలంలో గ్రేటర్ హైదరాబాద్ మాజీ డిప్యూటీ మేయర్, బోరబండ డివిజన్ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ బిఆర్ఎస్ పార్టీని వీడి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం విదితమే. ఈసందర్భంగా సోమవారం బోరబండ సైట్-2 వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు శివకుమార్ గుప్త బాబా ఫసియుద్దీన్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి అశోక్, రసాల నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వీరందరికి బాబాఫసియుద్దీన్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా బాబా ఫసియుద్దీన్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి తెలంగాణ ఉద్యమంలో పాల్గొని బిఆర్ఎస్ పార్టీకి ఎంతో సేవ చేసిన నాకు పార్టీలో ప్రాముఖ్యత కరువైందని, తన రాజకీయ ఎదుగుదలకు అడ్డుపడుతున్న వారిపై ఫిర్యాదు చేసినా బిఆర్ఎస్ పార్టీ పెద్దల మౌనాన్ని జీర్ణించుకోలేక బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరానని తెలిపారు. తన చేరికతో కాంగ్రెస్ పార్టీలో చేరడానికి పలువురు సిద్ధంగా ఉన్నారని ఈసందర్భంగా తెలియజేశారు.

## వాలంటైన్స్ డే గ్రీటింగ్ కార్డులను దగ్ధం చేసిన తెలంగాణ రాష్ట్ర బజరంగ్ సేనా అధ్యక్షులు లక్ష్మణ్‌రావు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃబజరంగ్ సేనా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలో సోమవారం వాలంటైన్స్ డేకు వ్యతిరేకంగా మెజంజాహీ మార్కెట్ చౌరస్తావద్ద గ్రీటింగ్ కార్డులను దగ్ధం చేస్తుండగా,అఫ్జల్‌గంజ్ పోలీసులు రంగ ప్రవేశంచేసి,గ్రీటింగ్ కార్డులను దహనం చేస్తున్న బజరంగ్ సేనా ప్రతినిధులను పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం వ్యక్తిగత పూఛీకత్తుపై విడుదల చేశారు. అరెస్టు అయిన వారిలో బజరంగ్ సేనా నేతలు సూర్య శుక్లా,మనోజ్,సునీల్ అగర్వాల్,చంచల్ సుగంధి, ఆచార్య ప్రమోద్ శాస్త్రిలు ఉన్నారు.

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE: R.R.DIST: HAYATHNAGAR.**

O.S.NO. 60 OF 2024

BETWEEN:

Rasukatchula Durgamma & others ...Petitioner/Plaintiffs

AND

The Tahsildar. Abdullapurmet & All concerned ...Respondents/Defendants

To All concerned

Please take notice that the Plaintiffs herein have filed a suit for declaration to declare them as the legal heirs of late Rasukatchula Chandraiah, vide O.S.No.60/2024, on the file of the Hon'ble Prl. Junior Civil Judge, at Hayathnagar and the same is posted on 28-02-2024 for the objections if any. As such, any person or persons have any sort of objection in respect of said claim of the Plaintiffs may approach the Hon'ble Court at 10-30 A.M., on the above said date, otherwise the Hon'ble Court will pass appropriate orders based on the materials available on record.

//BY ORDER OF COURT//

**P. GANESH,** *B.A., LLB.,*
Advocate,
Ibrahimpatnam, R.R. Dist, Cell: 9866286640, 6300895757

# మార్షల్ ఆర్ట్స్‌లో సత్తా చాటిన 'నలందా' విద్యార్థులు

**3వ అంతర్జాతీయ ఓపెన్ కరాటే, కుంగ్‌ఫూ ఛాంపియన్‌షిప్ 2024 పోటీల్లో ప్రతిభ చూపిన పలువురు విద్యార్థులు**



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: మార్షల్ ఆర్ట్స్‌లో వెంగళరావునగర్ నలందా స్కూల్ విద్యార్థులు సత్తా చాటి శభాష్ అనిపించుకున్నారు. నగరంలోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం జరిగిన 3వ అంతర్జాతీయ ఓపెన్ కరాటే, కుంగ్‌ఫూ ఛాంపియన్‌షిప్ 2024 పోటీల్లో నలందా విద్యా సంస్థల నుండి పలువురు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు అన్ని రౌండ్లలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి స్వర్ణ, రజత, కాంస్య పతకాలను కైవసం చేసుకున్నారు. పోటీల్లో నలందా విద్యాసంస్థలకు చెందిన గౌతమ్, కీర్తన, కీర్తన్, ఖలీల్, ప్రేమ్‌వర్ధన్ చూపిన అత్యుత్తమ పోరాట పటిమకు జడ్జిలు, న్యాయ నిర్ణేతలు అబ్బురపడ్డారు. వాస్తవానికి ఈ అంతర్జాతీయ పోటీల్లో శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్, భూటాన్ తదితర దేశాల నుండి సుమారు 2వేల మందికి పైగా మార్షల్ ఆర్ట్స్ నిష్ణాతులు పాల్గొనగా మనదేశం తరపున పాల్గొన్న నలందా విద్యార్థులు చూపిన అసాధారణ ప్రతిభ అందరిచేత ప్రశంసలు అందుకునేలా చేసింది. ఈ సందర్భంగా సోమవారం వెంగళరావునగర్‌లోని స్కూల్ ఆవరణలో నలందా విద్యా సంస్థల ఛైర్మన్ మంతెన శ్రీనివాస రాజా ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ విద్యార్థులు మార్షల్ ఆర్ట్స్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చడం వెనుక తమ పాఠశాలలో ఇచ్చే చక్కటి శిక్షణ, వారిలో దృఢ విశ్వాసం పెంపొందించడానికి చేసిన కృషి ఎంతో ఉందన్నారు. ఇది విద్యార్థుల తల్లిదండ్రుల నమ్మకాన్ని మరింత పెంచిందని తెలిపారు. మొక్కవోని సంకల్పం, దృఢమైన దీక్ష, పట్టువదలని సాధన విద్యార్థులను ఉన్నత శిఖరాల వైపు నడిపిస్తాయని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో నలందా విద్యా సంస్థల డైరెక్టర్ మంతెన సూర్యనారాయణ కాశ్యప్ వర్మ, ప్రిన్సిపాల్ శ్రీలత, సీనియర్ కరాటే కోచ్, హెడ్ జీవీ రెడ్డి, జూనియర్ కరాటే కోచ్ మహేందర్ తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# చత్రపతి శివాజీ జన్మదినం రోజు సెలవు దినం ప్రకటించాలి : సిడి చవాన్



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరపాలని, శివాజీ జయంతి రోజును సెలవు దినంగా ప్రకటించాలని శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ ఛైర్మన్ సిడి చవాన్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షుడు డాక్టర్ రోహిన్ రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన రోహిన్ రెడ్డి ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సెలవు దినం ప్రకటించాలని కోరుతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సిడి చవాన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అనేక సందర్భాల్లో సెలవు దినాలు ప్రకటించడం హర్షనీయమన్నారు. శ్రీ చత్రపతి శివాజీ జయంతి రోజు కూడా సెలవు దినం ప్రకటిస్తారని విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# పాఠశాల విద్యార్థులకు సాంఘిక శాస్త్ర టాలెంట్ టెస్ట్

**విజేతలకు బహుమతులు అందజేసిన, డి.ఈ.ఓ సుశీందర్‌రావు, విద్యాభిమాని నక్క శ్రీనివాస్ యాదవ్**

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలంగాణ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ వేదిక రాష్ట్ర శాఖ వారి ఆధ్వర్యంలో నక్క వెంకటస్వామి యాదవ్, నక్క యాదగిరి స్వామి యాద్ స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషన్ వారి సౌజన్యంతో ఎన్.వి.వై, ఎన్.వై.ఎస్ యాదవ్ జడ్‌పిహెచ్‌ఎస్ హయత్‌నగర్‌లో పదవ తరగతి విద్యార్థులకు రాష్ట్ర స్థాయి సాంఘిక శాస్త్ర టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. స్థానిక ఎస్‌విఎస్ గార్డెన్స్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్‌రావు, ఫోరం అధ్యక్షులు రథంగపాణిరెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, శ్రీమతి నక్క వెంకటమ్మ యాదవ్ నక్క యాదగిరి స్వామి యాదవ్ హయత్‌నగర్ ప్రధానోపాధ్యాయులు పి. ఇందిర, శ్రీ మతి నక్క భాగమ్మ యాదవ్ నక్క వెంకటస్వామి యాదవ్ సాహెబ్‌నగర్ ప్రధానోపాధ్యాయులు దినేష్, నక్క వెంకటమ్మ యాదవ్ నక్క యాదగిరి స్వామి యాదవ్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ ఫౌండేషన్ అధినేత, విద్యాభిమాని నక్క శ్రీనివాస్ యాదవ్, రంగారెడ్డి జిల్లా ఫోరం అధ్యక్షులు పొనగంటి మహిపాల్‌రెడ్డి, రాష్ట్ర, జిల్లా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. టాలెంట్ టెస్ట్‌లో తెలుగుమీడియం విద్యార్థులు 143 మంది, ప్రైవేట్ విద్యార్థులు 10 మంది కలిపి మొత్తం224 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. రాష్ట్ర స్థాయి టాలెంట్ టెస్ట్‌ను విజయవంతం చేసిన రాష్ట్ర సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులకు ఈ సందర్భంగా నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. టెస్ట్‌లో విజేతలుగా నిలిచిన 11 మంది విద్యార్థులకు విద్యాధికారి సుశీందర్‌రావు, విద్యాభిమాని నక్క శ్రీనివాస్‌యాదవ్‌లు బహుమతులు ప్రధానం చేశారు.



# క్రిస్టియన్ జేఏసీకి ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలవాలి

**తెలంగాణ క్రిస్టియన్ జేఏసీ ఛైర్మెన్ జిలుకర రవికుమార్**



హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ :తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం సర్వం కోల్పోయి, ఉప్పెన లాంటి ఉద్యమం చేసిన తెలంగాణ క్రిస్టియన్ జేఏసీ ప్రతినిధులుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చే సంక్షేమ ఫలాలు ఇవ్వాలని తెలంగాణ క్రిస్టియన్ జేఏసీ ఛైర్మెన్ జిలుకర రవికుమార్ డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమంలో కీలమైన భూమిక పోషించిన జేఏసీ నేతలకు గత ప్రభుత్వం ఎలాంటి న్యాయం చేయలేదన్నారు. సోమవారం బషీర్బాగ్ దేశోద్ధారక భవన్లో ఏర్పాటు చేసిన సమావేశంలో జేఏసీ ప్రతినిధులతో కలిసి ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం అనేక మంది అమరులవుతున్న సంధర్బంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న క్రైస్తవులంగా కలిసి జేఏసీగా ఏర్పడి మిలియన్ మార్చ్, చలో అసెంబ్లీ, సకల జనుల సమ్మె ఇలా అనేక రకాలుగా ఉద్యమంలో కీలకంగా పనిచేశామన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే క్రైస్తవులకు ప్రత్యేక చట్టం వస్తుందని, ప్రత్యేక నిధులు వస్తాయని ఆశించామన్నారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఉద్యమంలో పాల్గొన్న వారికి ఎలాంటి న్యాయం చేయలేదన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తమను గుర్తించి రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి పది జిల్లాలలకు చెందిన 2200 మంది క్రిస్టియన్ జేఏసీ ప్రతినిధులకు ఎలాంటి నిబంధనలు లేకుండా ఉద్యమకారులకు కేటాయించే విధంగా 250 గజాల స్థలం, నిర్మాణం కోసం రూ. 9లక్షలు, ప్రతినెల పెన్షన్ ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వారు కోరారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా జేఏసీ ఛైర్మెన్ బి.రత్నకుమార్, ఉమ్మడి మెదక్ జిల్లా ఛైర్మెన్ దాసరి శ్యాం రావు, జేఏసీ నాయకులు బంగారి రమేష్, మేకల సారయ్య, లూదియా, ఎం.పద్మ, ప్రభాకర్, యిర్మయి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాం : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు





దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజా సంక్షేమం కోసం నిత్యం పాటుపడుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని, ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా తమ దృాఎష్టికి తీసుకురావాలని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు శంభీపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వివిధ శుభ కార్యాలకు రావాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి, మల్లంపేట్ కౌన్సిలర్ మాదాసు వెంకటేష్, నాయకులు సీలం వీరందర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# స్వయం శక్తితో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్**



అల్లాపూర్, మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పార్వత్ నగర్ మినీ ఫంక్షన్ హాల్ లో మూడు నెలల క్రితం కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఖార్డ్ స్వచ్ఛంద సంస్థ ద్వారా ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ పూర్తిచేసుకున్న వారికి కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు మహిళలకు ఉపాధి లభిస్తుందనే ఉద్దేశంతో మహిళలు ఆర్థికంగా అభివృాఎద్ధి చెందాలని మహిళలు స్వయం శక్తితో ముందుకు కొనసాగాలని ఎమ్మెల్యే ఖార్డ్ స్వచ్ఛంద సంస్థ ద్వారా మూడు నెలల పాటు ఉచితంగా శిక్షణ ఇప్పించి సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పర్వత్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాహేద్ షరీఫ్ బాబా, శ్రీనివాస్ యాదవ్,కొండయ్య, మొయిజ్, మహిళా అధ్యక్షురాలు పార్వతమ్మ, ముత్యాల దుర్గ పర్వీన్ సుల్తానా, రేవతి, సన్న రాజుల లక్ష్మి, చిట్టెమ్మ, మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆనందంగా జీవించడానికి భక్తి ఒక సాధనం : మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : దైవ సాన్నిధ్యంలో అన్ని పరిమితులను దాటి ఆనందంగా జీవించడానికి భక్తి ఒక సాధనంలా తోడ్పడుతుందని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. సోమవారం గాజులరామారం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ కమిటీ సభ్యులు తన నివాసం వద్ద మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఈ నెల 18 న జరిగే శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర మహోత్సవానికి ఆహ్వానించారు. అలాగే రిట్జ్ టవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శ్రీ రామలింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి శ్రీశైలం గౌడ్ ను ఆహ్వానించారు.

# టీచ్ ఫర్ ఛేంజ్ ఫ్యాషన్ షో అదరహో...

## షో స్టాపర్లుగా నిలిచిన శ్రుతి హాసన్, శ్రీయా శరణ్, హర్షవర్ధన్



హైదరాబాద్, మేజర్ న్యూస్: పేద విద్యార్థుల చదువులకు నిధుల సమీకరణ కోసం ప్రతి ఏటా నిర్వహించే టీచ్ ఫర్ ఛేంజ్ ఫ్యాషన్ షో మరోసారి నగర వాసులకు వావ్ అనిపించింది.హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ నోటల్ లో ప్రముఖ సినినటి లక్ష్మీ మంచు ఆధ్వర్యంలో..టీచ్ ఫర్ చేంజ్ యొక్క వార్షిక నిధుల సమీకరణ ఫ్యాషన్ షో కోసం ఈ సారి షో స్టాపర్లుగా శ్రుతి హాసన్, శ్రీయా శరణ్, హర్షవర్ధన్ లతోపాటు ప్రముక క్రీడాకారులు సైనా నెహ్వాల్, పారుపల్లి కశ్యప్ వంటి ప్రముఖులు కూడా టీచ్ ఫర్ చేంజ్ కోసం ర్యాంప్ వాక్ చేశారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు టీచ్ ఫర్ చేంజ్ వార్షిక నిధుల సమీకరణ కోసం ఫిబ్రవరి 11న 9వ ఎడిషన్ లక్ష్మీ మంచు ఆధ్వర్యంలో నిర్వహించారు. స్టార్-స్టడెడ్ సెలబ్రిటీ ఫ్యాషన్ షోతో ఈ సారి నగర వాసులను కళ్ళు చెదురే షో గా నిలిచింది. ఈవెంట్లో మహిళల దుస్తుల కోసం ప్రఖ్యాత ఫ్యాషన్ మాస్ట్రోలు అమిత్ జీటీ, పురుషుల దుస్తుల కోసం శశాంక్ చెల్మిల్లా రూపొందించిన డిజైన్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమానికి సిద్ధార్థ ఫైన్ జ్యువెలర్స్ ఆభరణాలను అందజేస్తుంది. టీచ్ ఫర్ చేంజ్ వార్షిక నిధుల సమీకరణ కోసం ప్రముఖులు సినీ రంగ నటీనటుల భాగస్వామ్యంతో ముందుకు వెళ్తుంది. ఇందులో నగరానికి చెందిన వివిధ రంగాల ప్రముఖులు హాజరై తమవంతు సాయాన్ని అందిస్తూ నాణ్యమైన, మెరుగైన విద్యకు సాయంగా నిలుస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా వచ్చే ఆదాయం సంస్థ అభివృద్ధి కార్యక్రమాలకు కోసం వినియోగిచబడుతుంది, ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని చూపేందుకు ఈ సంస్థ ముందుకు వెళ్తుంది. ఈ షో లో సీరత్, ఫరియా అబ్దుల్లా, అవంతిక మిశ్రా, లేఖా ప్రజాపతి, అలేక్య హారిక, రాశి సింగ్, అక్షర గౌడ, అశోక్ గల్లా, ప్రదీప్ మాచిరాజు, విరాజ్ అశ్విన్, శ్రుతి హాసన్, శ్రీయా శరణ్, హర్షవర్ధన్ రాణే వంటి వారు ఈ వేడుకలో పాల్గొన్నారు. సుధీర్ బాబు,అదిత్, శివ కందూకూరి ,బ్యాడ్మింటన్ క్రీడాకారులు సైనా నెహ్వాల్, పారుపల్లి కశ్యప్, నోవాటేల్ జనరల్ మేనేజర్ రాబిన్ చేరియన్ తోపాటు తెలంగాణ రాష్ట్ర రహదారులు,భవనాల శాఖ, సినిమాటో గ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మి మంచు మాట్లాడుతూ ది టీచ్ ఫర్ చేంజ్ ఫ్యాషన్ షో కేవలం స్టైల్, గ్లామర్ మాత్రమే కాదు; అవసరమైన పిల్లల జీవితాలలో అర్ధవంతమైన మార్పును సృష్టించడానికి చేస్తున్న గొప్ప ప్రయత్నం అన్నారు. ఈ ప్రయత్నంలో ఎంతో మంది పెద్ద మనసుతో ముందుకు వచ్చి తమ వంతు సాయాన్ని

అందిస్తున్నారన్నారు. నిధులను సేకరించి విద్యార్థులకు వాటిని అందించి వారి భవిష్యత్తులో భాగం అవ్వాలనే ఆలోచనతోముందుకెళ్తున్నామని అన్నారు. శ్రీయా శరణ్ మాట్లాడుతూ.. టీచ్ ఫర్ చేంజ్స్ వార్షిక ఫ్యాషన్ షో నిధుల సమీకరణలో భాగమవ్వడాన్ని గౌరవంగా భావిస్తున్నామన్నారు. విద్య అనేది ప్రాథమిక హక్కు అని, టీచ్ ఫర్ చేంజ్ వంటి కార్యక్రమాలు ఇలాంటి మార్పుకు చాలా అవసరం అన్నారు.ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుంద న్నారు. మంచు లక్ష్మి నిజంగా అసాధారణమైన వ్యక్తిత్వం ఉన్న సహృదయిని అన్నారు. ఆమె అంకితభావానికి తన మద్దతును అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. హర్షవర్ధన్ రాణే మాట్లాడుతూ..కొన్ని సంవత్సరాలుగా మంచు లక్ష్మి వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు టీచ్ ఫర్ చేంజ్ చొరవలో భాగం కావడం అద్భుతమన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమంలో తాను భాగమవ్వడం, వారి కోసం ఫ్యాషన్ షోలో పాల్గొనడం గొప్ప అనుభూతి అన్నారు. ఆర్టీ హాస్పిటల్స్, త్రివుర కన్స్ట్రక్షన్స్ ఈ సంవత్సరం టీచ్ ఫర్ చేంజ్ యొక్క వార్షిక నిధుల సేకరణ ఫ్యాషన్ షోకు మద్దతునిస్తున్నాయి.

# మార్చ్ 3న జరిగే ప్రధమ వార్షికోత్సవ సభను జయప్రదం చేయండి

- గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే రాష్ట్రంలో అవినితి నెలకొంది - మెజార్టీ జనం సంపద సృష్టిస్తే పిడికెడు మంది బలం ఉన్న వారి చేతిలో అధికారం మన దౌర్భాగ్యం

- రాజ్యాధికారం కోసం గ్రామస్థాయి నుండి పార్టీని బలోపేతం చేసుకోవాలి - వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు రాయబడి పాండురంగం

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించి ఏడు దశాబ్దాలు దాటినా కార్మిక కర్షక,బహుజనుల రాజ్యాధికారం రాకపోవడం మెజార్టీ ప్రజల వెనుకబాటు తనమే కారణమని వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు రాయబండి పాండురంగం అన్నారు.సోమవారం వర్కర్స్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం గ్రేటర్ హైదరాబాద్ కొత్తపేట పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి కొప్పు యాదయ్యఅధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాండురంగం ప్రసంగిస్తూ కార్మిక కర్షక రాజ్యాధికారం దక్కాలంటే గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పార్టీని బలోపేతం చేయాలని పిలువునిచ్చారు. 85% గా కార్మిక కర్షక బహుజనులే దేశంలో సంపద సృష్టిస్తే ఆ సంపదంత పిడికెడు మంది చేతిలో బందీగా ఉండడం ఈ దేశం వెనుకబాటు తనానికి ఇంతకన్నా దౌర్భాగ్యం ఏముందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో అవినీతి వల్ల నిరుద్యోగం పేదరికం ఆర్థిక అంతరాలు నిరాశ నిస్పృవలు పెరిగి పోతున్నాయని, అవినీతి అక్రమ సంపదకు అడ్డుకట్ట వేయడం లో ప్రభుత్వాలు విఫలమయ్యాయనీ ఆరోపించారు. ఆర్థిక సంక్షేమం వల్ల లక్షల సంఖ్యలో కార్మికులు, ఉద్యోగాలను తొలగించడం దేశంలో నిరుద్యోగం పెరిగి వేల కుటుంబాలు ఆత్మహత్యలకు దారి తీస్తున్నాయని వాపోయారు. ఈ దేశంలో మెజార్టీ ప్రజల సామాజిక న్యాయం సమగ్ర అభివృద్ధి రాజ్యాధికారం కోసం మార్చి 3జరిగే వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా ప్రధమ వార్షికోత్సవ సభను జయప్రదం చేయాలని కార్మిక కర్షక లు మేధావులు కవులు కళాకారులు ప్రతి ఒక్కరు హాజరై వర్కర్స్ పార్టీ భవిష్యత్ కార్యాచరణ కోసం చేపట్టిన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.ఈ సభకు ముఖ్య అతిథులుగా ఆంధ్రజ్యోతి ఎడిటర్ .శ్రీనివాస్ ,బిఎల్ఎఫ్ రాష్ట్ర చైర్మన్ నల్ల సూర్యప్రకాష్ హాజరవుతున్నారని పాండురంగ చారి తెలిపారు. సమావేశంలో వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర




ప్రధాన కార్యదర్శి జీవన్ దుర్గే, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బి జంగయ్య ముదిరాజ్ లు ప్రసంగిస్తూ నీళ్లు నిధులు నియామకాలు కోసం తెలంగాణ తెచ్చుకుంటే పది సంవత్సరాల కాలంలో అభివృద్ధి శూన్యమైందని, నూతన ప్రభుత్వం హామీలతో గద్దెనెక్కిందని, తప్పకుండా హామీలు అమలు చేసి తీరాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ దుర్గే,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బి జంగయ్య ముదిరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ ,జి నరసింహ చారి, (ఖమ్మం) ఎస్వీ రాములు (రంగారెడ్డి )రాష్ట్ర కార్యదర్శులు కొప్పు యాదయ్య (నల్గొండ) గద్దోజు రమేష్ (మహబూబాబాద్ )సోమేశ్వరరావు( హైదరాబాద్ )మహమ్మద్ కిర్మణ్ (ములుగు) రాష్ట్ర కోశాధికారి కృష్ణమాచారి (కామారెడ్డి) మహిళా సమాఖ్య కన్వీనర్ చుక్కల శశికళ (హైదరాబాద్) ప్రజానాట్యమండలి కన్వీనర్ ఏ రామాచారి (ఖమ్మం) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోత్కూర్ మల్లాచారి, రవి యాదవ్, ఈ అరవింద్, కే ప్రసాద్, స్వాతి, నాగమణి, మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.



## చలో నల్గొండ సభను విజయవంతం చేద్దాం: ప్రధాన కార్యదర్శి అరవింద శర్మ

ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ :జల హక్కులు కాపాడేందుకు మంగళవారము 13న నల్గొండలో నిర్వహించే భారీ బహిరంగ సభకు ప్రతి ఒక్కరు తరలిరావాలని మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ పిలువునిచ్చారు. సోమవారము ఆర్కే వురం లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పిలువుమేరకుచలో నల్గొండసభకు మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యులు, మాజీ విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రా రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ సంస్థ నాయకులు, సబితమ్మ అభిమానులు పాల్గొనాలని కోరారు.

## రాజగోపురం నిర్మాణ పనులకు భూమి పూజ



అల్వాల్ మేజర్ న్యూస్:పాత అల్వాల్ లోనిఅతి వురాతనమైన శ్రీ సీతా రామచంద్రస్వామి దేవాలయం రాజగోవురం నిర్మాణానికి ఆలయ కమిటీ సభ్యు లు భూమి వూజ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మా ట్లాడుతూ...దీని నిర్మా ణానికి దాదావు 6 నెలలు సమయం పదుతుందని తెలి పారు. ఈ కార్యక్ర మంలో ఆలయ ప్రధాన అర్చకులు సంపత్, ఆచార్యులు రాజ శేఖర్, రామాలయ కమిటీ ప్రెసిడెంట్ పరంధామ, చంద్ర ప్రకాష్ రావు, రంగా రావు,చలపతిరావు,రఘు పతి రావు, తిరుమల రావు, రవీందర్ రావు, వది నెని గోపికృష్ణ, పాపా రావు, అలివేలు మంగ, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంఈఎస్ కాలనీలో కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి పర్యటన



అల్వాల్ మేజర్ న్యూస్ : అల్వాల్ డివిజన్ పరిధిలోని ఎన్‌కే రెసిడెన్సీ సమీపంలోని ఎంఈఎస్ కాలనీలో సోమవారం స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి అధికారుల తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా మురుగు కాల్వ అవుట్ లెట్ పై ఫిర్యాదు అందుకున్న కార్పొరేటర్, ఈ సమస్య ను పరిశీలించారు. ఈ సం ద ర్భంగా ఆమె మాట్లా డుతూ..అవుట్‌లెట్ క్లియ ర్‌గా ఉన్నందున సమస్య పరి ష్కా రానికి తగు చర్య లు తీసుకోవాలని అధికా రులను ఆదేశించారు.ఈ కార్య క్ర మంలో హెచ్ఎం డబ్ల్యూ ఎస్ఎస్‌బీ వర్క్ ఇన్‌స్పెక్టర్ శేఖర్, మల్లేష్ గౌడ్, ప్రేమ్, వులిరాజు, ప్రశాంత్, అరుణ్, సందీప్, కన్నాగౌడ్, హనుమంత్ పాల్గొన్నారు.

## హరివిల్లు కవితా సంపుటి ఆవిష్కరణ



ముషీరాబాద్/ రవీంద్ర భారతి మేజర్ న్యూస్ ఆలూరి కల్చరల్ అండ్ సోషల్ ఆర్గనైజేషన్ మరియు తెలంగాణ భాషా సంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటు వంటి కార్యక్రమంలో హరివిల్లు కవితా సంవుటి ఆవిష్కరణ, సాంస్కృతిక కార్యక్రమాలు, సినీ గాన లహరి మరియుఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ నిర్వహణలో హానరరీ డాక్టరేట్ అవార్డ్స ప్రదానోత్సవం రవీంద్రభారతి ఆడిటోరియం లో జరిగిన కార్యక్రమం లో గత 10 సంవత్సరాలుగా సాహితీ కళాసామాజిక సేవా రంగాలలో విశేష కృషి చేసిన ఇందిర ఆర్ట్స ఫౌండేషన్ స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలిగా రొమాంటిక్ సింగర్ గా అందించిన నిస్వార్థ సేవలను కొనియాడుతూ హానరరీ డాక్టరేట్ సంగీత, గాన కళలో అందుకోవడం జరిగింది అని సవినయంగా తెలువుతూ . కార్యక్రమానికి మాజీ కేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాలచారి, సినీ నటులు మాణిక్ తేజ,డా. ఆలూరి విల్సన్ అతిథుల చేతుల మీదుగా సాహితీ..కళా..సామాజిక..సాంస్కృతిక రంగాల్లో విశేష కృషి చేసిన వివిధ ప్రతిభావంతులకు అవార్డులను అందించడం జరిగిందిదని సవినయంగా మనవి చేస్తున్నాను.కార్యక్రమానికి ఆహ్వానం పలికిన ఆలూరి కల్చరల్ సోషల్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు,ఛైర్మెన్ డా. ఆలూరి విల్సన్ గారికి ..తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ..ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ సంస్థల అధికారులు ప్రతినిధులకు సభ్యులకు హృదయ పూర్వక ధన్యవాదములుతెలిపారు నిర్వాహకులు.

# అగ్రిగోల్డ్ ఆస్తులను వేలం వేసి అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలి

## రాష్ట్ర అధ్యక్షులు ఎన్ బాల మల్లేష్ డిమాండ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్: హిమాయత్ నగర్ లోని మగ్ధుం భవన్ లో గుడిమెట్ల రజిత అధ్యక్షతన అగ్రిగోల్డ్ బాధితుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. బాల మలేశం మాట్లాడుతూ.... అగ్రిగోల్డ్ కంపెనీ 1995లో ప్రారంభించబడిందనారు. అగ్రిగోల్డ్ కంపెనీలో డిపాజిట్ చేస్తే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి, డిపాజిట్ పేర్లతో తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ తమిళనాడు ,కర్ణాటక రాష్ట్రంలో దాదావు 5000 కోట్ల రూపాయలను వసూలు చేసి కొన్ని కంపెనీలను ప్రారంభించారు .ఆ డబ్బుతో స్థలాలు రిసార్ట్స్ నిర్మించారు. 2015 సంవత్సరం లో డిపాజిట్ దారులకు డబ్బులు తిరిగి ఇవ్వవలసి వచ్చినందుకు, అగ్రిగోల్డ్ కంపెనీ మేనేజ్మెంట్ చేతులెత్తేసిందనీ తెలిపారు .మేనేజ్మెంట్ ను అరెస్టు చేసి గత ప్రభుత్వాలు చేతులు దులుపుకున్నాయన్నారు .తమ కష్టార్జితాన్ని నష్టపోయామని, మోసపోయామని అనుకున్న కొంతమంది డిపాజిట్ దారులు ఆత్మహత్యలు చేసుకున్నారు. మరి కొంతమంది డిపాజిట్ దారులు వారిని చేర్పించిన ఏజెంట్ల ఇండ్ల మీద దాడులు చేసి కొట్టారు .డిపాజిట్ దారులు ఒత్తిడితో రాష్ట్ర ప్రభుత్వాలు అగ్రిగోల్డ్ ఆస్తులను జప్తు చేసి బాధితులను ఆదుకుంటామని హామీ ఇచ్చాయి. కానీ ఆచరణలో ఒక ఆంధ్రప్రదేశ్లో తప్ప ఎక్కడ డిపాజిట్ దారులకు డబ్బులు రాలేదు. తెలంగాణ రాష్ట్రంలో అగ్రిగోల్డ్ కంపెనీలో డిపాజిట్ చేసిన వారు, చేయించిన ఏజెంట్లు మొత్తం దాదావు 5 లక్షల వారి మొత్తం డిపాజిట్లు 500 కోట్ల రూపాయల వరకు ఉంటాయి .తెలంగాణ రాష్ట్రంలో అగ్రిగోల్డ్ ఆస్తులు 1000కోట్లకు పైగా ఉంటాయన్నారు. అగ్రిగోల్డ్ కంపెనీ మూతబడి ఏడు సంవత్సరాలు గడిచింది. తెలంగాణలో అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలను పరిష్కారం కాకపోవడంతో అనేకమంది బాధితులు ఆత్మహత్యలు చేసుకున్నారు . అగ్రిగోల్డ్ బాధితులు ఎన్నికల సమయంలో శ్రీ రేవంత్ రెడ్డి గారిని కలిసినప్పుడు మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మీకు మీ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందనీ గుర్తు చేశారు. అగ్రిగోల్డ్ బాధితుల విజ్ఞప్తులు1) తెలంగాణ రాష్ట్రంలో అగ్రిగోల్డ్ కంపెనీ ఆస్తులు ను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని వాటిని వేలం వేసి డిపాజిట్ దారులకు తక్షణమే తెలంగాణ ప్రభుత్వం డబ్బులు చెల్లించి బాధితులను ఆదుకోవాలి2) తెలంగాణ రాష్ట్రంలో అగ్రిగోల్డ్ బాధితుల సమస్యల పరిష్కారానికి ఉన్నంత అధికారంలో హైపవర్ కమిటీ ఏర్పాటు చేయాలి3) కంపెనీ ఫౌండర్ డైరెక్టర్ వారి కుటుంబ సభ్యుల వారి బినామీ పేర్ల మీద ఉన్న సకల ఆస్తులను అటాచ్మెంట్ చేయాలి4) అగ్రిగోల్డ్ యాజమాన్యం రియల్ ఎస్టేట్ వెంచర్లలో ప్లాట్లను కొనుగోలు చేసిన వారందరికీ రిజిస్ట్రేషన్ చేసి స్వాధీనం చేయాలి5) అగ్రిగోల్డ్ మోసాల వల్ల చనిపోయిన కుటుంబాలకు 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించాలి అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సానుభూతితో అర్థం చేసుకొని అగ్రిగోల్డ్ ఆస్తులను వేలం వేసి బాధితులను ఆదుకోవాలని కోరుతున్నాము. ఈ సమావేశం లో అగ్రిగోల్డ్ రాష్ట్ర కార్యదర్శి గోగుల వెంకటేశ్వర్లు, రాష్ట్ర కోశాధికారి మద్దినేని రామారావు కార్యవర్గ సభ్యురాలు నల్లబోలు సునీత అనసూర్య, హైమవతి, లక్ష్మి, రాజకుమారి,రాజు,పావనరావు, గోపి, క్రిష్టారావు, సుధాకర్, నాగేశ్వరరావు,పి.పూర్ణ, ఎస్.డి.పాషా, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

### గాయకుడి జీవిత చరిత్ర నాటకంగా రావడం ఆనందదాయకం

# ఘంటసాలకు ఘనమైన నివాళి



వనస్థలిపురం,మేజర్న్యూస్ః అమర గాయకుడు ఘంటసాల వెంకటేశ్వర్రావు 50వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన గొప్ప తనాన్ని ప్రపంచానికి చాటాలని, నాటకాన్ని బ్రతికించాలని, పేద క ళా కా ం ు ల క ు చేయూతనివ్వాలనే ముఖ్య ఉద్దేశ్యాలతో ఆయన జీవితాన్ని ఒక నాటకంగా రచించి, దర్శకత్వం వహించిన భాస్కరుని సత్య జగదీష్, సాయి సంతోషి నాట్య మండలి వారు స్టేషన్ ఘన్పూర్ సురభి కళాకారులచే నాటకాన్ని ప్రదర్శించచేశారు. ఫిబ్రవరి 9వ తేదీన త్యాగరాయ గాన సభ ప్రధాన మందిరంలో జరిగిన నాటక ప్రదర్శనలో ఆ మహా గాయకుని జీవితంలోని ముఖ్యమైన ఘట్టాలను ఆదారంగా చేసుకొని అనేక మలుపులతో, ఆసక్తికరంగా రచన గావించిన ర చయిత ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొన్నాడు. ప్రదర్శించాల్సిన సన్ని వేశాలను అన్నింటిని ఒక పద్దతి ప్రకారం ఏర్చి కూర్చి దర్శకుడు తన ప్రతిభా పాతవాలతో ఆద్యంతం ఆసక్తికరంగా నాటకాన్ని నడిపించి ప్రేక్షక జన సమూహాన్ని సమ్మోహన పరిచిన తీరు అమోఘంగా ఉందని ప్రదర్శనను తిలకించిన పలువురు నాటకాభిమానులు అభిప్రాయం వ్యక్తం చేశారు. దీనికి తోడు అనుభవజ్ఞులైన సురభి కళాకారులు పాత్రలకు ప్రాణం పోసి నాటకాన్ని తారా స్థాయికి తీసుకువెళ్లారు. ప్రతి సన్ని వేశానికి పరవశించిన ప్రేక్షకులు చప్పట్లు కొడుతూ అభినదనలు తెలియజేశారు. రచయిత దర్శకుడు అమర గాయకునిపై అభిమానంతో ప్రదర్శింప చేసిన ఈ నాటకం ఆయనకు నివాళి అన్నారు. ఈ మధ్య కాలంలో ఒక గాయకుడి జీవిత చరిత్ర నాటకంగా రావడం ఆనందదాయకమని సంతోషం వ్యక్తం చేశారు. రచయిత దర్శకుడు ఒకకే కావడం వల్ల అతను ఘంటసాలకు వీరాభిమాని కావడం వల్ల అతడు చేసిన ప్రయోగం సాహసం, సంపూర్ణంగా విజయవంతం అయిందని నిర్వాహకులు తెలిపారు. నటులు ఇంద్రకుమార్, కొండలరావు, రాయలు, జానకి రామయ్య, సుధాకర్, పూర్ణానంద్, హారిక, రమాలక్ష్మి, సుకన్య లు నటించి ప్రేక్షకులను మెప్పించారు. ఘంటసాల మ్యూజిక్ అకాడమీ వారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి జి.టి. శ్రీనివాస్తో పాటు కే.వి రావు, విజయ్కుమార్, గాయనీ గాయకులు చంద్రతేజ ఆమని, శారద సాయి, జివి రమణ తదితరులు పాల్గొన్నారు.

# వాలెంటైన్స్ డే అడ్డుకొని కల్తీ ప్రేమను ఎండగడతాం : భజరంగ్ దళ్

సోమాజిగూడ/మేజర్ న్యూస్:వాలంటైన్స్ డే ను వ్యతిరేకించాలని బజరంగ్దళ్ డిమాండ్ చేసింది. కల్తీ ప్రేమను ఒలకపోసే ప్రేమికులను అడ్డుకునే తీరుతామని హెచ్చరించింది. సోమవారం ఆబిడ్స్ జిపిఓ (జనరల్ పోస్ట్ ఆఫీస్) ఎదుట వాలెంటైన్స్ డే గ్రీటింగ్స్ ను బజరంగ్దళ్ కార్యకర్తలు దహనం చేశారు. విదేశీ సంస్కృతి నశించాలని .. స్వదేశీ సంప్రదాయాన్ని పెంచి పోషించాలని.. విదేశీ మాఫియాను తరిమికొట్టాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి, బజరంగ్దళ్ నేతలు రాహుల్, సుమంత్, ప్రవీణ్ మాట్లడారు. స్వదేశీ సంప్రదాయాన్ని పరిరక్షణ కోసం ఎంతకైనా పోరాడుతామన్నారు. ఓయో రూములతో సహా పార్కులు సినిమా టాకీస్ లో బేకరీలలో వాలెంటెన్స్ ను ప్రోత్సహిస్తూ ఈవెంట్స్ కండక్ట్ చేస్తే కచ్చితంగా అడ్డుకొని తీరుతామని హెచ్చరించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను 14వ తేదీన ఇళ్లలో నుంచి బయటకు పంపవద్దని, వారి సెల్ ఫోన్లను అప్రమత్తతలో ఉంచాలని సూచించారు. బజరంగ్దళ్ విశ్వహిందూ పరిషత్ అనేది ప్రేమకు వ్యతిరేకం కాదని.. వాలెంటెన్స్ డే కు మాత్రమే వ్యతిరేకమని తేల్చి చెప్పారు. కార్పొరేట్ వ్యాపారస్తులు తమ స్వలాభం కోసం, వ్యాపార విస్తరణ కోసం లవర్స్ డే ను పెంచి పోషిస్తున్నాయని ఆరోపించారు. పబ్బులు, క్లబ్బులు, హోటల్స్, లాడ్జిలలో ఈవెంట్స్ కండక్ట్ చేస్తే ఎట్టి పరిస్థితిలో అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో బజరంగ్దళ్ నాయకులు మహేష్ యాదవ్, శంకర్, అభిలాష్, అఖిల్, నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## అబిడ్స్ చౌరస్తాలో వాలెంటైన్స్ డే గ్రీటింగ్స్ దహనం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్: వాలం టైన్స్ డే ను వ్యతిరేకించాలని బజరంగ్దళ్ డిమాండ్ చేసింది. కల్తీ ప్రేమను ఒలకపోసే ప్రేమికులను అడ్డుకునే తీరుతామని హెచ్చరించింది. సోమ వారం ఆబిడ్స్ జిపిఓ (జనరల్ పోస్ట్ ఆఫీస్) ఎదుట వాలెం టైన్స్ డే గ్రీటింగ్స్ ను బజరంగ్దళ్ కార్యకర్తలు దహనం చేశారు. విదేశీ సంస్కృతి నశించాలని .. స్వదేశీ సంప్రదాయాన్ని పెంచి పోషించాలని.. విదేశీ మాఫియాను తరిమికొట్టాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి, బజరంగ్దళ్ నేతలు రాహుల్, సుమంత్, ప్రవీణ్ మాట్లడారు. స్వదేశీ సంప్రదాయాన్ని పరిరక్షణ కోసం ఎంతకైనా పోరాడుతామన్నారు. ఓయో రూములతో సహా పార్కులు సినిమా టాకీస్ లో బేకరీలలో వాలెంటెన్స్ ను ప్రోత్సహిస్తూ ఈవెంట్స్ కండక్ట్ చేస్తే కచ్చితంగా అడ్డుకొని తీరుతామని హెచ్చరించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను 14వ తేదీన ఇళ్లలో నుంచి బయటకు పంపవద్దని, వారి సెల్ ఫోన్లను అప్రమత్తతలో ఉంచాలని సూచించారు. బజరంగ్దళ్ విశ్వహిందూ పరిషత్ అనేది ప్రేమకు వ్యతిరేకం కాదని.. వాలెంటెన్స్ డే కు మాత్రమే వ్యతిరేకమని తేల్చి చెప్పారు. కార్పొరేట్ వ్యాపారస్తులు తమ స్వలాభం కోసం, వ్యాపార విస్తరణ కోసం లవర్స్ డే ను పెంచి పోషిస్తున్నాయని ఆరోపించారు. పబ్బులు, క్లబ్బులు, హోటల్స్, లాడ్జిలలో ఈవెంట్స్ కండక్ట్ చేస్తే ఎట్టి పరిస్థితిలో అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో బజరంగ్దళ్ నాయకులు మహేష్ యాదవ్, శంకర్, అభిలాష్, అఖిల్, నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## హాష్ అయిల్ కలిగి ఉన్న ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు



చందానగర్,మేజర్ న్యూస్ : నిషేధిత మాదక ద్రవ్యమైన హాష్ అయిల్ కలిగి ఉన్న ఇద్దిరిని చందానగర్ పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 760 గ్రాముల హాష్ ఆయిల్,2 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.. ఈ సంఘటనకు సంబంధించి వివరాలను ఇన్స్పెక్టర్ శ్రీధర్ తెలిపారు.ఆదివారం రాత్ర లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులను చూసి ముగ్గురు నిందితులు ఏ1 ) నర్మాద్ ప్రవీణ్ కుమార్(32 ),ఏ 2 )వద్దాడి సాయి కుమార్(28), ఆటో దిగి పారిపోవడానికి ప్రయత్నించగా వారిని పట్టుకొని పోలీసులు తనిఖీ చేయగా వారి వద్ద హాష్ ఆయిల్ విక్రయిస్తున్నట్లు గుర్తించి వారిని అదువులోకి తీసుకున్నారు.వీరిలో మూడో నిందితుడు ఏ3) రాజారావు పరారీలో ఉన్నాడని ఇన్స్పెక్టర్ తెలిపారు.వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామని ఇన్స్పెక్టర్ తెలిపారు.

## అవార్డుల రారాజు చిరంజీవి : గుబ్బల లక్ష్మీనారాయణ



జీడిమెట్ల మేజర్ న్యూస్ : టాలీవుడ్ మెగాస్టార్కు మరో అరుదైన గౌరవం లభించింది. కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రకటించిన అవార్డుల్లో మెగా స్టార్ చిరంజీవిని పద్మవి భూషణ్ వరించిందని, ఇప్ప టికే అవార్డుల రారాజుగా నిలిచిన మెగా స్టార్కు మరో అత్యు న్నతమైన ఘనతను సొంతం చేసుకున్నారని, సినీ ప్రియులు, అభిమానుల గుండెల్లో పేరు సంపాదించుకున్న చిరును పలు ప్రతిష్ఠాత్మక అవార్డులు వరించడం ఎంతో గర్వంగా ఉందని గుబ్బల లక్ష్మీనారాయణ అన్నారు. మెగాస్టార్ చిరంజీవిని సినీ నటుడుగా కలామ తల్లికి చేసిన సేవకు గాను కేంద్ర ప్రభుత్వము పద్మ విభూషణ్ ప్రకటించిన శుభ సందర్భంగా సోమవారం అఖిల భారత యువత వ్యవస్థాపక అధ్యక్షుడు రవణం స్వామి నాయుడు ఆధ్వర్యంలో మెగా పవర్ యూత్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ మెగాస్టార్ చిరంజీవినీ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. దేశం లోనే రెండవ అత్యంత పురస్కారమైన పద్మవిభూషణ్ అవార్డుకు ఎన్నికైనందుకు చాలా సంతోషంగా ఉందని లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.

# ప్రకృతి పర్యావరణాన్ని రక్షిద్దాం : ప్రజా కవి జయరాజ్



కాప్రా, మేజర్ న్యూస్ : ప్రకృతిని పర్యావరణాన్ని రక్షించడానికి జర్నలిస్టులు సైతం కలిసి రావాలని ప్రకృతి ప్రజా కవి గాయకుడు డాక్టర్ జయరాజ్ పిలుపునిచ్చారు. జయరాజ్ పుట్టినరోజును పురస్కరించుకొని జర్నలిస్టులు ఆయనకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జయరాజ్ మాట్లాడుతూ ప్రకృతికి విరుద్ధంగా జీవిస్తూ పర్యావరణాన్ని నాశనం చేస్తున్నామని తద్వారా ప్రజలు తమ ఆరోగ్యాన్ని కోల్పోతున్నారని తెలిపారు. పేపర్ ప్లేటు, గ్లాసు, ప్లాస్టిక్ బ్యాగులకు వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగునాడు దినపత్రిక ఎడిటర్ గుమ్మడి హరిప్రసాద్, ధరణి దినపత్రిక ఎడిటర్ జి రోజా రాణి, నేత్రం దినపత్రిక ఎడిటర్ ఇంద్రపాల సత్యానారాయణ, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మసీదు నుంచి ప్రభుత్వ పథకాలు, సేవల కోసం రహ్నుమాయి కేంద్రం ప్రారంభం




హైదరాబాద్, మేజర్‌న్యూస్‌ః వివిధ ప్రభుత్వ పథకాలు, సేవలతో ప్రజలను కనెక్ట్ చేయడమే లక్ష్యంగా హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ (హెచ్ హెచ్ ఎఫ్) ఆధ్వర్యంలో లాంగర్ హౌజ్‌లోని మస్జిద్ ఈ మహమ్మదీయాలో ఏర్పాటు చేసిన 'రహ్నుమాయి' కేంద్రాన్ని ప్రభుత్వ సలహాదారు (మైనార్టీ సంక్షేమం) ఎండీ షబీర్ అలీ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వనున్న అనేక పథకాలకు రేషన్ కార్డుల నమోదు కీలకమన్నారు. టీఎమ్ఆర్‌ఈఐఎస్‌లో అందిస్తున్న ఉచిత విద్యను వినియోగించుకునేలా మైనార్టీలను ప్రోత్సహించాలని కోరారు. మసీదుల్లోని ప్రతి కేంద్రాన్ని ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై అవగాహన ఉన్న కౌన్సెలర్లు, నిపుణుల బృందం నిర్వహిస్తుందన్నారు. వీరంతా శిక్షణ పొందిన వారేనన్నారు. ప్రారంభంలో రహ్నుమాయి కేంద్రాలు 15-20 మసీదులలో తెరవబడతాయన్నారు. ప్రతి కుటుంబం వివరాలు నమోదు చేయడానికి ప్రత్యేక యాప్ రూపొందించబడిందని తెలిపారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్‌కు చెందిన ముజ్తబా హసన్ అస్కారీ మాట్లాడుతూ సామాన్య ప్రజానీకానికి, ప్రజారోగ్యానికి మధ్య వారధిగా గత పదేళ్లగా హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ పని చేస్తోందన్నారు. నగరంలో 15 మసీదుల సహకారంతో ఈ సిటిజన్ కనెక్ట్ నడవనుందన్నారు. హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ చేసిన సర్వేలలో వివిధ ప్రభుత్వ పథకాలలో ముస్లిం మైనారిటీల నమోదు పేలవంగా ఉన్నట్లు తేలిందన్నారు. 32-35 శాతం ఓటర్లకు ఓటరు గుర్తింపు కార్డులు లేవన్నారు. 35-38 శాతం మందికి సరిదిద్దాల్సిన రేషన్ కార్డులు ఉన్నాయన్నారు. 25 శాతం మందికి రేషన్ కార్డులు లేవన్నారు. 14 శాతం మంది పిల్లలు మాత్రమే ప్రభుత్వ పాఠశాలలకు వెళుతున్నారని తెలిపారు. 75 శాతం మందికి పైగా ఆరోగ్యశ్రీ కార్డులు లేవన్నారు. ప్రభుత్వ స్కాలర్‌షిప్‌ల ఉపయోగించుకుంటున్న వారు కూడా తక్కువేనన్నారు. ఈ రహ్నుమాయి కేంద్రాలు వెనుకబడిన వర్గాల పిల్లలకు సహాయం చేస్తుందన్నారు. సర్వేలో మహమ్మారి తరువాత నగరంలో 10-12 శాతం మంది పిల్లలు బడి మానేశారన్నారు. రహ్నుమాయి కేంద్రాలకు ఐదు కిలోమీటర్ల పరివాహక ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలకు జియో ట్యాగింగ్ చేశామన్నారు. విద్యలో ప్రభుత్వ స్కాలర్‌షిప్‌లు, ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల కోసం ఎన్‌రోల్‌మెంట్‌పై కౌన్సెలర్లు విద్యార్థులు, తల్లిదండ్రులకు మార్గనిర్దేశం చేస్తామన్నారు. జనన, మరణ ధృవీకరణ పత్రాలు, ఓటరు ఐడీలు, పాన్ కార్డ్, వివాహ ధృవీకరణ పత్రం, సదరం సర్టిఫికేట్, ఆధార్, రేషన్, ఆరోగ్యశ్రీ కార్డులు, వీధి వ్యాపారుల కార్డు తదితర విషయాలలో ఒంటరి మహిళలకు సహాయం చేస్తుందన్నారు. మిగిలిన వారికి మార్గదర్శకత్వం, కౌన్సెలింగ్ చేస్తుందన్నారు. వృద్ధాప్య పింఛను, వితంతు పింఛను, ఒంటరి మహిళల పింఛను, మహాలక్ష్మి పథకం, షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి, ఆరోగ్యలక్ష్మి పథకాలలో నమోదు చేసుకోవడానికి ఒంటరి మహిళలకు కేంద్రం మార్గదర్శకత్వం, సహాయాన్ని అందిస్తుందన్నారు. గృహహింస, విడాకుల కేసులు పెరుగుతున్నందున కౌన్సెలింగ్, న్యాయ సహాయం కూడా కలదన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్, ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ కార్డుల నుంచి ఎల్ వో సీ పొందడంలో కూడా డెస్క్ సహాయం చేస్తుందన్నారు.

# పారిశుద్ధ్య పనుల్లో విఫలమవుతున్న గోషా మహల్ సర్కిల్ ఏఎమ్‌హెచ్‌ఓ



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :బస్తీలు,వీధులు పరిశుభ్రంగా ఉండాలంటే సఫాయి కార్మికులు శ్రద్ధతో పని చేయాలి. ఈ పని జరగాలంటే వీరిని నడిపించే ఏ ఎమ్ హెచ్ ఓ బాధ్యతగా పనిచేయాలి. కానీ గోషామాల్ సర్కిల్ కు చెందిన ఏ ఏం హెచ్ వో శ్రీకాంత్ రెడ్డి అలసత్వంతో గన్ ఫౌండ్రీ డివిజన్లో పారిశుద్ధ్యం పడకేసిందనీ బిజెపి దళిత మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓం ప్రకాష్ బీశ్వ తెలిపారు. వీధులు ,రోడ్లు ఊడ్చేవారు లేక చెత్తతో గబ్బు లేచిపోతున్నాయనీ వాపోయారు. సోమవారం గన్ ఫౌండ్రి కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ బిశ్వ ఉదయం సమయంలో డివిజన్లో పర్యటించారు. పారిశుద్ధ్య కార్మికులు తమ పనిని చిత్తశుద్ధితో చేయటం లేదని గమనించారు. వీరిని పర్యవేక్షించాల్సిన ఎస్ఎఫ్ఏలు శ్రద్ధ చూపకపోవడంతో పారిశుద్ధ్యం పడకేసిందన్నారు. కార్పొరేటర్ ఆదేశానుసారం భ్మీ ఓం ప్రకాష్

సోమవారం ఉదయం గన్ ఫౌండ్రీ బస్తీలోని రోజరీ కాన్వెంట్ పరిధిలోని చెత్తను ఏ ఏం హెచ్ ఓ కి స్వయంగా పిలిచి చూపించారు. ఎస్ ఎఫ్ ఏ లు తమ కింద ఉండే కార్మికుల పై పర్యవేక్షణ సరిగా ఉండదని, పైగా వారి వేలిముద్రలను డ్యూటీకి వచ్చిన సమయంలో తీసుకొని, తమ ప్రైవేటు పనులకు ఎస్ఎఫ్ఏలు వెళ్ళిపోతున్నట్లు తెలిసిందనీ అన్నారు. అనంతరం మళ్లీ పని ముగిసే సమయానికి వచ్చి వేలిముద్రలు తీసుకుంటున్నట్టు సమాచారం తెలిసిందన్నారు. ఈ కారణంగా వీరిపై పర్యవేక్షణ లేకపోవడంతో తమ ఇష్టాను రీతిలో వ్యవహరిస్తూ తమ పరిధిలోని వీధులను శుభ్రం చేయకుండా , చెత్తను సేకరించకుండా తమ సూపర్వైజర్ ,ఎస్ ఎఫ్ ఏ వచ్చేవరకు ముచ్చట్లు పెడుతూ కాలం వెళ్ళదిస్తున్నట్లు తెలిపారు. వీరు కేవలం డబ్బులు వచ్చేటువంటి వ్యాపార సముదాయాల ప్రాంతంలో మాత్రమే పరిశుభ్రం చేస్తూ, చెత్తను సేకరిస్తూ ఉంటారని తెలిసింది. వీరిని సక్రమంగా పనిచేయించాల్సిన ఏ ఎమ్ హెచ్ ఓ. ఇతని క్రింది ఉద్యోగులతో ఏనాడు మాట్లాడిన రోజు లేదని తెలిపారు. డివిజన్లో ఎప్పుడైనా ఎమ్మెల్యే లేదా ఉన్నత అధికారుల పర్యటన ఉంటేనే ,ఆ ప్రాంతాన్ని శుభ్రం చేస్తారని అన్నారు. లేకుంటే చెత్తను ఎత్తే వారే ఉండరనీ పలువురు తెలిపారు. ఈ విషయంపై స్థానిక కార్పొరేటర్ డిప్యూటీ కమిషనర్ కు ఎన్నోసార్లు వినతి పత్రాలు, సంప్రదింపులు జరిపిన ఫలితం లేదని తెలిపారు. ఫుల్ బాగ్ బస్తీ ప్రాంతంలో చెత్తను ఎత్తే వారు లేక గుట్టల్లా పేరుకుపోయిందని చెప్పారు. ఈ బస్తీని పర్యవేక్షించే ఎస్ ఎఫ్ ఏ వెంకటేష్ విధులను మానేసిన, ఈ స్థానంలో కొత్త వ్యక్తిని ఇంతవరకు భర్తీ చేయలేదని తెలిపారు. కార్మికుల్లోనే ఒకరికి పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించడంతో ఈ ప్రాంత కార్మికులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని వెల్లడించారు. డివిజన్లోని అగర్వాల్ ఛాంబర్స్ వద్ద డంపు చేసిన చెత్తను తొలగించాలని ఏం హెచ్ ఓ కు ఫిర్యాదు చేసిన ఇంతవరకు ఫలితం లేదని అన్నారు. దీనికంతటికి కారణం ఏ ఎమ్ హెచ్ ఓ నిర్లక్ష్యమేనని అన్నారు. గోషామల్ సర్కిల్లోనే పలు డివిజన్లో పారిశుద్ధ్యం గాడిదప్పితే ,ఈ అధికారికి చార్మినార్ సర్కిల్ విధులను కూడా అదనంగా అప్పగించినట్లు తెలిసిందన్నారు. ఇప్పటికైనా జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్ కళ్ళు తెరిచి పారిశుద్ధ్యం పై దృష్టి పెట్టాలని వెల్లడించారు. విధులను నిర్వర్తించడంలో విఫలమవుతున్న పారిశుద్ధ్య కార్మికులు వారిపై ఉండే సూపర్వైజర్లు, మీరు చేస్తున్న దందాలపై సమగ్ర సమాచారాన్ని డిప్యూటీ కమిషనర్ సేకరించాలని అన్నారు. తక్కువగా ఉన్న పారిశుద్ధ కార్మికులను వెంటనే భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. పారిశుద్ధ్యం పై అశ్రద్ధగా వ్యవహరిస్తున్న

## ఎఎమ్‌హెచ్‌ఓ శ్రీకాంత్ రెడ్డి పై తగిన చర్యలు తీసుకోవాలి : భీశ్వ ఓం ప్రకాష్



భీశ్వ ఓం ప్రకాష్ , బిజెపి నేత : సర్కిల్ ఏ ఎం హెచ్ ఓ శ్రీకాంత్ రెడ్డి నిర్లక్ష్యంతో డివిజన్లో పారిశుధ్యం పూర్తిగా విఫలమైంది. సఫాయి కార్మికులపై పర్యవేక్షణ చేయాల్సిన ఎస్ ఎఫ్ ఏ లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. డబ్బులు వచ్చే వాణిజ్య సముదాయాల వద్ద మాత్రమే పని చేస్తున్నారు. బస్తీలను పట్టించుకోవడం లేదు. సఫాయి కార్మికులు తక్కువగా ఉండడంతో డివిజన్లో పారిశుద్ధ్యం పడకేసింది. వీరందరితో పని చేయించాల్సిన సర్కిల్ ఏ ఏం హెచ్ ఓ పూర్తిగా విఫలమయ్యాడు. డిప్యూటీ కమిషనర్ , జోనల్ కమిషనర్ పారిశుధ్యం పై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. లేకుంటే స్థానిక కార్పొరేటర్ తో కలిసి జిహెచ్‌ఎంసి కార్యాలయం ఎదుట నిరసన తెలువుతామని చెప్పారు.

# టాటా హిటాచీ ఈఎక్స్ 200ఎల్సీ ప్రైమ్ విడుదల



హైదరాబాద్, మేజర్ న్యూస్: అధిక నాణ్యత గల నిర్మాణ పరికరాలు అందించడంలో పేరెన్నికగన్న టాటా హిటాచీ ఈఎక్స్ 200ఎల్సీ ప్రైమ్ను హైదరాబాదులోని హైందవ గౌరిక్ కన్వెన్షన్లో టాటా హిటాచీ, రీకాన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ (అధీకృత డీలర్ పార్టనర్) సీనియర్ మేనేజ్మెంట్, కస్టమర్ల సమక్షంలో సోమవారం విడుదల చేశారు. ఇది తవ్వకంలో శ్రేష్టమైనది. విశ్వసనీయత కలది. ఈ సందర్భంగా టాటా హిటాచీ మార్కెటింగ్ జనరల్ మేనేజర్ బీకేఆర్ ప్రసాద్ మాట్లాడుతూ టాటా హిటాచీ ఉత్పత్తులకు ఇది అద్భుతమైన జోడింపు అన్నారు. కంపెనీ అచంచలమైన నిబద్ధతకు, క్రాఫ్టింగ్లో అంకితభావానికి నిదర్శనమన్నారు. ఈఎక్స్ 200ఎల్సీ ప్రైమ్ పరిశ్రమ ప్రమాణాలను మెరుగుపరుస్తుందని పేర్కొన్నారు. శ్రేష్ఠతకు కొత్త బెంచ్మార్కును సెట్ చేస్తుందన్నారు. అధునాతన ఈఎక్స్ 200ఎల్సీ ప్రైమ్ దాని వారసత్వాన్ని కొనసాగిస్తుందన్నారు. మన్నిక, సామర్థ్యంతో అప్గ్రేడ్ చేసిన యంత్రం విభిన్న నిర్మాణ అవసరాలకు నమ్మదగినదిగా ఉందన్నారు. వినూత్న పరిష్కారంగా ప్రైమ్ కీర్తికి పునాది వేసిందని తెలిపారు. కొత్త, మెరుగైన ఇంజిన్ కలదన్నారు. ఐక్యూహెచ్ఎస్ అధునాతన హైడ్రాలిక్ సిస్టమ్, బహుళ మోడ్ ఎంపికలతో ఉందన్నారు. మెరుగైన ఆపరేటర్ సీటు, మల్టీకలర్ ఎల్సీడీ మానిటర్ ఉన్నాయన్నారు. 30 శాతం మృదువైన ఆపరేటింగ్ లివర్లు, కొత్త ఆడియో ప్లేయర్తో ఉందన్నారు. ఇన్సైట్ (టెలిమాటిక్ సూట్), 4జీ కనెక్టివిటీతో లభిస్తుందన్నారు.

# ప్రజా స్వామ్యంలో హింసకు తావులేదు

**మార్కెట్ చైర్మన్ అరుణపై దాడి అమానుషం : మీడియా కమిటీ చైర్మన్ రాజు గుప్త**

ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ :అచ్చంపేట మార్కెట్ చైర్మన్ అరుణ పై రైతులు దాడి చేయడం అమానుషమని, ప్రజాస్వామ్యంలో హింసకు తావు లేదని సరూర్నగర్ ఆర్యవైశ్య సంఘం మీడియా కమిటీ చైర్మన్ శ్రీకాకోళ్ల రాజు గుప్తా అన్నారు. సోమవారము ఆర్కే పురంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూఆర్య వైశ్యులు మార్కెట్ చైర్మన్ గా ఉండడం కొందరు జీర్ణించుకోలేక ఇలాంటి చర్యలకు పాటుపడుతున్నారని అన్నారు. సమాజంలో అన్ని కులాలతో పాటు వైశ్యులకు కూడా రాజకీయాల్లో ఉండేందుకు హక్కు ఉందని అన్నారు. తుకాలలో మోసాల జరిగితే ,గీట్టు గిట్టుబాటు ధర లబిచక పోతే చైర్మన్ కు, సెక్రటరీకి కానీ లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయాలి కానీ ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడడం పాల్పడం సమంజసం కాదని అన్నారు. రైతులు ఆమెను కొట్టుకుంటూ తీసుకురావడం అమానుషమైన చర్యని అన్నారు. ఇప్పటివరకు ఎందరో అచ్చంపేట మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీ చైర్మన్ లు చేసిన వారు ఉన్నారు కానీ ఏ మార్కెట్ చైర్మన్ పై కూడా దాడి చేయలేదని అన్నారు .ఇలాంటి పునరావృతం కాకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి వారిపై కేసు నమోదు చేయాలని అన్నారు.

# ఛలో నల్గొండ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : పద్మారావు గౌడ్

సీతాఫలమండి, మేజర్ న్యూస్: బీఆర్ఎస్ నాయకత్వం కృష్ణా నదీ జలాల సమస్యపై మంగళవారం నిర్వహిస్తున్న ఛలో నల్గొండ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సికింద్రాబాద్ ఎంఎల్ఏ తీగుల్ల పద్మారావు గౌడ్ పిలుపునిచ్చారు. ఛలో నల్గొండ కార్యక్రమం ఏర్పాట్లు, జన సమీకరణ తదితర అంశాలపై ఆయన సోమవారం సీతాఫలమండి కార్యాలయంలో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి అడ్డగుట్ట, సీతాఫలమండి, మెట్టుగూడ, బౌద్ధనగర్, తార్నాక డివిజన్లకు సంబంధించి ఆయా డివిజన్ల కార్పొరేటర్‌లు పెద్ద సంఖ్యలో కార్యకర్తలను నల్గొండ సభకు తరలించాలని పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా సూచించారు. తాము మాత్రమే తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించగలుగుతామని అన్నారు. కార్పొరేటర్‌లు కంది శైలజ, రాసూరి సునితలతో పాటు నేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులపై సత్వర చర్యలు: శ్రీనివాస్ రెడ్డి, అల్వాల్ డీసీ

అల్వాల్ మేజర్ న్యూస్ :ప్రజావాణిలో వచ్చి న అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పు డు పరిశీలన జరిపి సమ స్యలను పరిష్కరించాలని అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం అల్వాల్ సర్కిల్ కార్యాల యంలో నిర్వహించిన ప్రజావాణిలో పాల్గొన్న ఆయన,పలు సమస్య లపై ప్రజల నుంచి దరఖా స్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజావాణి ఫిర్యాదుల సత్వర పరి ష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించా రు. సాయంత్రం వేళలో పలు కాలనీలలో కుక్కల బెడద అధికంగా ఉందని, అక్కడక్కడ నిలిచి ఉన్న చెత్తాచెదారాన్ని,వ్యర్థ పదార్థాలను తొలగించా లని మల్లికార్జున గౌడ్, తూప్రాన్, లక్ష్మణ్, రవి, అంతోని తదితరులు ప్రజావాణిలో అధికారుల కు తమ సమస్యలను విన్నవించారు.దీనికి స్పందించిన డిప్యూటీ కమిషనర్,ఆయా సమస్య ల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో ఏఎంసి నరసింహారెడ్డి స్వామి నారాయణ అధికారులు పాల్గొన్నారు

# దేశంలోని రైతులకు....మహిళలకు...యువతకు నా పద్మవిభూషణ్ అంకితం

-రాజకీయాల్లో లేనని.. ఇకపై వచ్చే అవకాశం లేదు : మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

-ఎంపీ సుజనా చౌదరి, మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో వెంకయ్య నాయుడుకు ఘన సత్కారం



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : తాను ప్రస్తుతం రాజకీయాల్లో లేనని.. ఇకపై వచ్చే అవకాశమూ లేదంటూ మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మక పద్మవిభూషణ్ పురస్కారాన్ని వెంకయ్యనాయుడుకు ప్రకటించిన సందర్భంగా గచ్చిబౌలి అన్వయ కన్వెన్షన్‌లో సోమవారం ఎంపీ సుజనా చౌదరి, మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన అభినందన సభలో వెంకయ్య నాయుడుని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి వెన్నెముకైన రైతులకు, మహా శక్తి అయిన మహిళలకు, దేశ భవిష్యత్ అయిన యువతకు తన పద్మ విభూషణ్ అవార్డ్‌ను అంకితమిస్తున్నానని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. ఆర్ఎస్ఎస్ నేర్పిన క్రమశిక్షణ, నీతి నిజాయితీ, సమయపాలన ఉన్నత స్థాయికి చేరుస్తాయని అన్నారు. తాను రాజకీయాల్లో లేనని, ఇకపై వచ్చే అవకాశం కూడా లేదన్నారు. నేను నమ్మిన సిద్ధాంతం నన్ను నమ్మిన పార్టీ తోడ్పాటు కూడా ఉందన్నారు. తనకు ఈ అవార్డు అంటే నచ్చదని, అనేక విశ్వవిద్యాలయాలు డాక్టరేట్‌లు ఇస్తామంటే వద్దన్నానని కానీ ప్రధానమంత్రి కార్యాలయం ప్రకటించిన ఈ పద్మ అవార్డు రాజకీయాలకు అతీతంగా ప్రకటించారని అందుకే ఈ అవార్డును స్వీకరిస్తున్నానని తెలిపారు. ఐదుగురు భారత ఆణిముత్యాలు అయిన మహనీయులకు భారతరత్న అవార్డులు ప్రకటించడం చాలా సంతోషంగా ఉందన్నారు. మన తెలుగువాడు అయిన పీవీ నరసింహారావుకు భారతరత్న అవార్డు ప్రకటించడం అభినందనీయమన్నారు. ప్రధానమంత్రి తీసుకున్న నిర్ణయాలను అభినందిస్తున్నానని, మనం కూడా మన భారతీయ సంస్కృతిని మర్చిపోవద్దని, సాటి మానవుడికి సహకరించాలన్నారు. పిల్లలతో సమయం గడపాలని, కుటుంబ వ్యవస్థను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తల్లిదండ్రులను ఆఖరి క్షణం వరకు కాపాడుకోవాలని, ప్రకృతితో కలిసి జీవించాలని సూచించారు. ఇప్పటి పిల్లలు ఏది కావాలన్నా గూగుల్‌ను సంప్రదిస్తున్నారని, ఇది ఎంతమాత్రం మంచిది కాదన్నారు. మన దేశ యువతకు సరైన నాయకత్వం అందించాలని, మన అందరం కలిసి శక్తివంతమైన భారతదేశాన్ని నిర్మించుకోవాలన్నారు. ఎంపీ సుజనా చౌదరి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం వెంకయ్య సేవలను గుర్తించి పద్మ విభూషన్ ఇవ్వడం సంతోషకరమని, భావి తరాలకు మెరుగైన విలువలను అందించేందుకు ఆయన ఎంతో కృషి చేశారని, తెలుగు రాష్ట్రాల నుంచి జాతీయ స్థాయి రాజకీయాల్లో కీలకంగా వ్యవహరించారన్నారు. రాజకీయాలు అంత సులభం కాదని, తాను రాజకీయాలు వదిలేయాలి అనుకున్నపుడు ఆయనే పోరాడాలి అని స్ఫూర్తి నింపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్‌తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి కరాటే పోటీలలో బంగారు, రజిత, కాంస్య పతకాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులు




హైదరాబాద్, మేజర్ న్యూస్ : జాతీయస్థాయి కరాటే పోటీలలో పాల్గొని విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. విశాఖపట్నం స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియం వైజాగ్ నందు 2024 10,11,శనివారం ఆదివారం నిజి షోటో కాన్ నేషనల్ కరాటే అకాడమీ వారు జాతీయ స్థాయీ కరాటే ఓపెన్ ఛాంపియన్‌షిప్ నిర్వహించారు. ఈ కరాటే పోటీలలో వివిధ జిల్లాలు, రాష్ట్రాలు, జాతీయస్థాయి నుండి వేలాది మంది విద్యార్థులు పోటీ చేశారు. ఈ పోటీలలో బాచుపల్లి హైదరాబాద్‌కు చెందిన రవి రాక్స్ షోటోకాన్ కరాటే అకాడమీకి చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి బంగారు, రజిత, కాంస్య పతకాలు సాధించినట్లు మాస్టర్ కె రవి నాయక్ తెలిపారు. ఈ జాతీయ స్థాయి పోటీలలో కటాస్, ఫైట్ విభాగాలలో బంగారు పతాకాలు సాధించిన విజేతలకు ఇండియన్ శిహాన్ వి రవీందర్ కుమార్, రవి రాక్స్ షోటో కాన్ స్పోర్ట్స్ కరాటే అకాడమీ అధ్యక్షుడు మాస్టర్ కే రవి నాయక్ విజేతలను అభినందించారు.

## ఘనంగా మార్కండేయ జయంతి

### పాల్గొన్న పద్మశాలి నూతన కార్యవర్గం



హైదరాబాద్, మేజర్ న్యూస్: మార్కండేయ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పద్మశాలి సంఘం కు నూతన కార్యవర్గం ను ఎన్నుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులుగా సీత వైద్యం కిషోర్ ను పద్మశాలి కుల బాంధవులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నుకున్న సందర్భంగా పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం తరఫునుంచి మార్కండేయ స్వామి జయంతి ఉత్సవం జరుపుకుంటూ ఇట్టి కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో పాల్గొంటూ నూతన కార్యవర్గం పటాన్చెరు పద్మశాలి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు (సీతా వైద్యం కిషోర్ నేత)( వై వెంకటరమణ ప్రధాన కార్యదర్శి)(ఎస్ వి సత్యనారాయణ ప్రధాన సలహాదారుడు)( చీత జ్ఞానేశ్వర్ ఉపాధ్యక్షుడు)( జక్క సంగమేష్ ట్రెజరర్)(మాదాస్ రమేష్ జాయింట్ సెక్రటరీ)(దండి వేణుగోపాల్ ముఖ్య సలహాదారుడు)( సగ్గం నరసింహులు)( ఆర్గనైజింగ్ సెక్రటరీ పద్మచంద్రకాంత్ )( జాయింట్ సెక్రెటరీ అప్పం శ్రీనివాస్)(ఎస్ వి అరుణ్ కుమార్ )(ఆర్గనైజింగ్ సెక్రెటరీ వర్కల బసవలింగం)( కందగట్ల వినోద్)(ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్ వి మురళి)( ఆకు రాతి నాగేశ్వరరావు)( జొన్న మండ్ర గిరిబాబు)( కార్య నిర్వాహకులు భోగ శ్రీశైలం)( కొత్త ఇంటి సూర్యనారాయణ)(ఎన్ రామదాస్) ( భోగ మల్లేశం)( పల్నాటి వెంకటేశం) ఇట్టి కార్యక్రమంలో పద్మశాలి నూతన కార్యవర్గం కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీత్రివేణి పాఠశాల 36వ వార్షికోత్సవం

### పాల్గొన్నా 700 మంది విద్యార్థులు






హైదరాబాద్, మేజర్ న్యూస్ : చంపాపేటలోని మినర్వాగార్డెన్ లో శ్రీతివేణి పాఠశాల 36వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. సుమారు 700 మంది విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారని పాఠశాల కరస్పాండెంట్ కె.గోవర్ధన్ రెడ్డి తెలిపారు. తమ పాఠశాలలో 25 సంవత్సరాలు ముగించుకొని వివిధ రంగాలలో ఉన్నత పదవులను పొందిన పలువురు పూర్వ విద్యార్థులు నేటి ఈ పాఠశాలకు ముఖ్య అతిథులుగా విచ్చేసినందుకు సంతోషాన్ని వ్యక్త పరిచారు. వారి చేతుల మీదుగా విద్యార్థుల కు బహుమతి ప్రధానం చేశారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిధిగా విచ్చేసిన ప్రముఖ సాఫ్ట్వేర్ నిపుణుడు, వివిధ దేశాలలో తమ కంపెనీ శాఖలను నిర్వహిస్తున్న లింగిడి శ్రీ కాంత్ మాట్లాడుతూ..విద్యార్థుల అభిరుచుల మేరకు ఉపాధ్యాయులు, వారి తల్లిదండ్రులు వారిని ప్రోత్సహించినచో బాధ్యత తో ఏదైన రంగంలో రాణించగలుగుతారన్నారు. వారికి చిన్న అభిరుచిని నెలకొల్పడంలో వివిధ రంగాలలో తల్లిదండ్రుల పాత్ర కీలకం అని పేర్కొన్నారు. అనంతరం పాఠశాల చైర్మన్ సురేందర్ రెడ్డి తో కలిసి గతసంవత్సరం 10వ తరగతిలో జిపిఎ 10/10 సాధించిన అయిదుగురు విద్యార్థులు శివాని, నేహా,పూజిత, శరత్, మాకుబ్ అక్తర్ లకు రూ .25,000/-చొప్పున నగదు బహూకరించారు .ఈ ఉనకాలు విద్యార్థులు ప్) దర్శించిన సుమారు 22 సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షకులను అబ్బురపరిచాయి. అధిక సంఖ్యలో తల్లిదండ్రులు తరలి వచ్చి వార్షికోత్సవంను విజయవంతం చేసినందుకు పాఠశాల ప్రిన్సిపాల్ శారద కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా అవసరాలకు అనుగుణంగా మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నాం : కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజా అవసరాలకు అనుగుణంగా మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నామని, ప్రతీ కాలనీ, బస్తీల్లో సైతం ప్రజా అవసరాలు తెలుసుకొని అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామని కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ పేర్కొన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ బహదూర్ పల్లిలోని 13వ వార్డులలో రూ.40 లక్షల వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజి, రూ.24 లక్షల వ్యయంతో సి.సి.రోడ్లు, 15వ వార్డు వినాయక్ నగర్ కాలనీలో రూ.12 లక్షల వ్యయంతో సి.సి రోడ్డు నిర్మాణ పనులను వైస్ చైర్మన్ పద్మారావు స్థానిక కౌన్సిలర్లతో కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానికంగా చేపట్టిన పలు అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎల్లుగారి సత్యనారాయణ, భారత్ కుమార్, సీనియర్ నాయకులు మైసిగారి వెంకటేష్, సగ్గిడి పద్మారావు, సగ్గిడి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కొమురయ్య యాదవ్, పాక్స్ డైరెక్టర్ సత్యనారాయణ, మునిసిపల్ వైస్ ప్రెసిడెంట్ శివ యాదవ్, మునిసిపల్ యూత్ అధ్యక్షులు మైసిగారి శ్రీకాంత్, నాయకులు సగ్గిడి నర్సింగ్ రావు, చంద్రయ్య గుప్త, క్రిష్ణ, ఈశ్వర, సద్దం, సత్తయ్య, అనిల్, శ్రావణ్, క్రిష్ణ నీల, ఓం శ్రీకాంత్, శ్యామ్, వరాల రాము, పవన్, జగన్, వెంకటేష్, రాము నాయక్, స్థానిక నాయకులు, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య

సబ్-ఎడిటర్స్ కావలెను

'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు
సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను

సంప్రదించవలసిన ఫోన్ నెం.
9494662279
మేనేజర్ - హెచ్ఆర్

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# పుల్కల్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని వి.హెచ్.పి మెరుపు ధర్నా

**- బాలికలు బొట్టు చెరిపివేయాలని.. గాజులు తొలగించాలని.. కాళ్ల పట్టీలు తీసివేయాలని ప్రిన్సిపాల్ ఆదేశం..!**

**-పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తూ పాస్టర్ చేత ప్రేయర్ నిర్వహణ.. - క్రిస్మస్ కేకులు కట్ చేసి విద్యార్థులకు బలవంతంగా పంపిణీ**

**- ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్ పట్టించుకోకపోవడంతో వి.హెచ్.పి ఆందోళన**



సోమాజిగూడ/మేజర్ న్యూస్:సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం వుల్కల్ మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ను సస్పెండ్ చేయాలని విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేసింది. పాఠశాలకు హాజరయ్యే విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేసి మతమార్పిడి చేస్తున్న ప్రిన్సిపల్ జ్యోతి నీ వెంటనే సస్పెండ్ చేయాలని పెద్ద ఎత్తున ఆందోళనకు దిగింది. భాగ్యనగర్ లోని తెలంగాణ విద్యాశాఖ కమిషనరేట్ ఎదుట సోమవారం మెరువు ధర్నా నిర్వహించింది. దాదావు రెండు నెలల నుంచి ఇదే విషయమై స్థానిక ఎంఈఓ, డిఈఓ, కలెక్టర్, తెలంగాణ మోడల్ స్కూల్ అడిషనల్ డైరెక్టర్ ను కలిసి సమస్యను వివరించినా పట్టించుకోవడంలేదని.. అందుకే తాడోపేడో తేల్చుకుంటామని విశ్వహిందూ పరిషత్ ధర్మ ప్రసార్ రాష్ట్ర కోకన్వీనర్ సుభాష్ చందర్ హెచ్చరించారు. దాదావు 50 మంది విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ కార్యకర్తలు కమిషనరేట్ ఎదుట రోడ్డుపై మెరువు ధర్నా నిర్వహించరు. దీంతో అవాక్కైన పోలీసులు వారిని అడ్డుకునేందుకు తీవ్ర ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా పోలీసులు, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలకు మధ్య తోవులాట చోటుచేసుకుంది. అనంతరం 30 మంది కార్యకర్తలను అదువులోకి తీసుకొని ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ కు తరలించి, సాయంత్రం దాకా అరెస్టు చేశారు. ఈ అరెస్టు అన్యాయమని, వెంటనే మాడల్ స్కూల్ ప్రిన్సిపల్ ను సస్పెండ్ చేయాలని సుభాష్ చందర్ డిమాండ్ చేశారు. బాలికలు కాళ్లకు పట్టీలు వేసుకుంటే వాటిని తీసివేయాలని.. బొట్టు పెడితే తొలగించాలని.. గాజులు వేసుకుంటే వాటిని నిషేధించాలని.. రకరకాల ఆంక్షలు పెడుతూ.. హిందూ బాలికలను హిందూ బాలురను బలవంతంగా మతమార్పిడి చేస్తున్నారని ఆరోపించారు. చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడుతున్న ప్రిన్సిపాల్ జ్యోతిని వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. అదేవిధంగా క్రిస్మస్ వేడుకలను స్కూల్లో నిర్వహిస్తూ.. పాస్టర్ ను తీసుకువచ్చి ప్రేయర్ నిర్వహించి యేసు ప్రభువే గొప్ప దైవమని విద్యార్థులకు బోధించడం దుర్మార్గమైన చర్య అని సుభాష్ చందర్ మండిపడ్డారు. మతం మారని విద్యార్థుల పట్ల అమానుషంగా వ్యవహరిస్తూ తీవ్ర వేదింవులకు గురి చేస్తున్నటువంటి ప్రిన్సిపల్ పట్ల ప్రభుత్వం ఉదాసీనత ప్రదర్శిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వెంటనే ఆమెను సస్పెండ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంలో తాత్సారం ప్రదర్శిస్తే వచ్చే రోజుల్లో భారీ ప్రదర్శన నిర్వహించి, రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు పూనుకుంటామని ఆయన హెచ్చరించారు. విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ నాయకులు దివాకర్, రాజశేఖర్, కరుణాకర్, శివ సాయి, నవీన్, మహేష్, రాహుల్, ప్రవీణ్, శంకర్ తదితరులను పోలీసులు అరెస్ట్ చేసి సాయంత్రం వదిలిపెట్టారు.

## పిపిగా బాధ్యతలు స్వీకరించిన పల్లె నాగేశ్వరరావు



హైదరాబాద్, మేజర్ న్యూస్:నూతనంగా తెలంగాణ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటి సారిగా సోమవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా పల్లె నాగేశ్వర్ రావు కలిసి కృఎతజ్ఞతలు తెలిపారు. రేవంత్ రెడ్డిని కలిసిన వారిలో పల్లె నాగేశ్వరరావు తో తన న్యాయవాద బృఎధం ఉన్నది. ఇదిలా ఉండగా ప్రస్తుతం పల్లె నాగేశ్వరరావు తెలంగాణ హై కోర్ట్ బార్ అసోసియేషన్ కు అధ్యక్షులు గా పదవి బాధ్యతలు కొనసాగిస్తున్నారు.

## అరుణ గుప్తాపై దాడిని ఖండించాలి

**– తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య జర్నలిస్ట్ యూనియన్**

హైదరాబాద్, మేజర్‌న్యూస్: అచ్చంపేట మార్కెట్ చైర్మన్ అరుణపై రైతులు దాడి చేయడం అమానుషమని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నారాయణ మల్లేష్ బాబు, ప్రధాన కార్యదర్శి బల్లు సతీష్,ఉపాధ్యక్షులు నరేంద్రుల అమర్ గుప్తా తీవ్రంగా ఖండించారు. ఆర్య వైశ్యులు మార్కెట్ చైర్మన్‌గా ఉండడాన్ని కొందరు జీర్ణించుకోలేక ఇలాంటి అమానుష చర్యలకు పాలుపడుతున్నారని ఆరోపించారు. సమాజంలో అన్ని కులాలకు చెందిన ప్రతి ఒక్కరూ ముక్త కంఠంతో ఖండించాలని మల్లేష్‌బాబు డిమాండ్ చేశారు. వైశ్యులకు కూడా రాజకీయాల్లో ఉండేందుకు హక్కు ఉందని అన్నారు. తూకాలలో మోసాల జరిగితే, గిట్టుబాటు ధర లభించకపోతే చైర్మన్‌కు, సెక్రటరీకి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయాలి కానీ ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడడం సమంజసం కాదని అన్నారు. ఆమెను కొట్టుకుంటూ తీసుకురావడం అమానుషమైన చర్యని అన్నారు. ఇప్పటివరకు ఎందరో అచ్చంపేట మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీ చైర్మన్లు చేసిన వారు ఉన్నారనీ, కానీ ఏ మార్కెట్ చైర్మన్ పై కూడా దాడి చేయలేదని అన్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని, దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి వారిపై కేసు నమోదు చేయాలని అన్నారు. దోషులను శిక్షించేంతవరకు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపట్టేందుకు కూడా ఆర్యవైశ్యుల సిద్ధంగా ఉన్నారని అన్నారు. అరుణ గుప్త పట్ల జరిగిన ఇలాంటి సంఘటన రాష్ట్రంలో మరే మహిళ పట్ల జరగకుండా చూడాలన్నారు.

## ఘనంగా ప్రేమ కుమార్ జన్మదిన వేడుకలు

**ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు**




కె పి హెచ్ బీ కాలనీ, మేజర్ న్యూస్: నిరంతర ప్రజా సంక్షేమం కోసం పరితపిస్తూ, గెలుపైనా, ఓటమైనా ప్రజలతోనే నా జీవనం అంటూ జన సైనికులందరిలో స్ఫూర్తిని నింపుతూ ముందుకు సాగుతున్న జన నేత కూకట్పల్లి నియోజకవర్గ జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ కి హృఎదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఐదవ ఫేస్ జనసేన పార్టీ ఆఫీస్ లో ఘనంగా ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు , వీర మహిళలు, కార్యకర్తలు, మీడియా ప్రతినిధులు, అభిమానులు, మిత్రులు శ్రేయోభిలాషులు, పార్టీలకి అతీతంగా పాల్గొని ప్రేమ కుమార్ జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు.

## బల్దియా కమ్యూనిటీహాల్‌లో శ్రీబొడ్రాయి-శ్రీరేణుక ఏల్లమ్మ నూతన విగ్రహాలకు ప్రత్యేక పూజలు



అబిడ్స్ జోన్, మేజర్ న్యూస్ఃజియాగూడ డివిజన్‌లోని ఇమాంపురాలో నవ భారత సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం బల్దియా కమ్యూనిటీహాల్‌లో శ్రీబొడ్రాయి-శ్రీరేణుక ఏల్లమ్మ తల్లి నూతన విగ్రహాల పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా 64 దేవతల పూజ,ముక్కోటి దేవతల పూజలు,వాస్తు పూజ,నవగ్రహాల పూజ,బొడ్రాయి, శ్రీరేణుక ఏల్లమ్మ స్థాపన పూజ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. చివరగా యజ్ఞం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు ఏ. యాదయ్య,ఆర్. బాలకిషన్, జి. వినయ్‌కుమార్,ఎం.మహేష్ బాబు, డి. లక్ష్మినారాయణ,జె.నర్సింహా,జె. జగదీష్, వి. నర్సింగ్‌రావు,సి. బాబు,సి. నర్సింగ్‌రావు, సి. సత్యనారాయణ,ఎం. సురేందర్,ఏ.గౌతమ్ పాల్గొన్నారు

## హెచ్ఎంఏ ఆగ్రో ఇండస్ట్రీస్ లిమిటెడ్

**క్యూ 33ఫ్యామిలీ ఎఫ్ వై24 కోసం నక్షత్ర ఆదాయాలను నివేదిస్తుంది**

సోమాజిగూడ,మేజర్ న్యూస్ : హైదరాబాద్12 ఫిబ్రవరి హెచ్ఎంఏ ఆగ్రో ఇండస్ట్రీస్ లిమిటెడ్ హ్యాండిల్ ఫుడ్స్ మరియు వ్యవసాయ ఉత్పత్తులలో అగ్రగామిగా ఉంది ఫిబ్రవరి 08 2024న జరిగిన బోర్డు మీటింగ్‌లో 31డిసెంబర్ 2023తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలలకు సంబంధించి ఆడిట్ చేయని కంపెనీ ఆర్థిక ఫలితాలను ఆమోదించింది.31 డిసెంబర్ 2023తో ముగిసిన త్రైమాసికంలో కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయం రూ 12517.23 63 మరియు 4 వృఎద్ధిని నమోదు చేసింది.ఎబిటడా రూ 759.50 84 మరియు 173 వృఎద్ధిని చూవుతోంది పి ఎ టి రూ 491.01 75మరియు 772 వృఎద్ధి చెందింది. క్యు 3 9 24 పనితీరుపై వ్యాఖ్యానిస్తూ మిస్టర్ గుల్జెబ్ అహ్మద్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ హెచ్ఎంఏ ఆగ్రో ఇండస్ట్రీస్ బలమైన భారత ఆర్థిక వ్యవస్థ నేపథ్యంలో మేము అసాధారణమైన త్రైమాసికాన్ని ఐ ఎన్ ఆర్ 12 517.23 మిలియన్ల వద్ద అత్యధిక త్రైమాసిక రాబడిని సాధించడం మా స్థితిస్థాపకత మరియు వ్యూహాత్మక దూరదృఎష్టికి నిదర్శనం రాబడి మరియు మెట్రిక్‌లు రెండింటిలోనూ ఫ్యామిలీ ఎఫ్ వై 23 గణాంకాలను అధిగమించడం మా 5 ఎక్స్ దృఎష్టిలో మా వురోగతిని ప్రతిబింబిస్తుందిదేశీయ మరియు ఎగుమతి మార్కెట్ల నుండి లక్ష్య విక్రయ ఆదాయాన్ని సాధించడంలో సహాయపడే దేశీయ మరియు ఎగుమతి మార్కెట్లలో నిర్వహణ మెరుగుదలని చూసింది మరింత విలువ ఆధారిత ఉత్పత్తులపై దృఎష్టి సారించడం ఎగుమతుల్లో పెరుగుదల మరియు బియ్యం మరియు చేపలు వంటి వివిధ విభాగాలలో వైవిధ్యం కారణంగా సంవత్సరం మూడవ త్రైమాసికంలో ఎబిటడా మార్జిన్‌లో పెరుగుదల కొనసాగుతుందని మేనేజ్‌మెంట్ నమ్మకంగా ఉందిఇంతకుముందు కంపెనీ 1 10 నిష్పత్తిలో స్టాక్ స్ప్లిట్‌ను అమలు చేసింది అంటేరూ ముఖ విలువ కలిగిన ప్రతి ఈక్విటీ షేర్ యొక్క సబ్-డివిజన్‌స్ప్లిట్ 10 ఒక్కొక్కటి రూ ముఖ విలువ కలిగిన పది ఈక్విటీ షేర్లలోకి వూర్తిగా చెల్లించబడింది. 1 ప్రతి ఒక్కటి వూర్తిగా చెల్లించబడిందనీ కంపెనీ వెల్లడించింది.

## శిథిలావస్థకు గురిఅయిన మోతి మార్కెట్‌ను మాడరన్ మార్కెట్‌గా తీర్చిదిద్దాలి-బద్దం సతీష్‌గౌడ్



అబిడ్స్ జోన్, మేజర్ న్యూస్ః గోషామహల్ నియోజకవర్గం గన్‌ఫౌండ్రి డివిజన్‌లోని ఇసామియాబజార్‌లోగల మోతి మార్కెట్ పరిధిలోగల అజాద్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ బల్దియా వారి ఆధ్వర్యంలో నిర్మించిన ఈ మార్కెట్ నేడు శిథిలావస్థకు చేరిందని,ఈ మార్కెట్‌ను మోడరన్ మార్కెట్‌గా తీర్చిదిద్దేందుకు హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను, గోషామహల్ నియోజకవర్గం డెవలప్‌మెంట్ ఫోరం కన్వీనర్,నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బద్దం సతీష్‌గౌడ్ కోరారు. ఈ మార్కెట్‌లో సుమారు 60మంది వ్యాపార సముదాయాలు ఉన్నాయని,అప్పట్లో ఇక్కడి వ్యాపారులు నామ మాత్రపు అద్దెనుకూడ చెల్లించేవారని,సంబంధిత అధికారుల సరియైన పర్యవేక్షణ లేకపోవడంతో,మార్కెట్ పరిస్థితి శిథిలావస్థకు చేరిందన్నారు. శిథిలావస్థకు చేరిన ఈ మార్కెట్‌ను మాడరన్ మార్కెట్‌గా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్‌గారు తగిన చొరవ తీసుకోవాలని ఆయన కోరారు.

## సూర్య దినపత్రిక క్యాలండర్‌ను ఆవిష్కరించిన షిర్డీసాయిబాబా దేవాలయం పూజారి పండిత్ గణేష్ జోషి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః"సూర్య" దినపత్రిక నూతన సంవత్సర క్యాలండర్‌ను భవానినగర్‌లోగల శ్రీషిర్డీసాయిబాబా దేవాలయంలో ఆలయ కమిటీ కోశాధికారి కాశి విశ్వనాథ్,ఆలయ పూజారి పండిత్ గణేష్ జోషిలు లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు ఆలయంలో సూర్య దినపత్రిక మరింత అభివృద్ధి చెందాలంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.